Regd: No. H 634

Andhra Janatha

4 పేజీలు: 7 నయా పైసలు

INFORMATION & PUBLIC RELATIONS
AND Hyderabad, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

మీ ఇంటికి మీరు దూరంగా వున్నా స్వంత ఇంటిలో వున్నట్టు
అనుభూతిని కలిగించే స్థలం
న్యూ ప్యారడైజ్ హోటల్
(ఉన్నత శ్రేణికి చెందిన బోర్డింగ్ మరియు లాడ్జింగ్)
భోజనం, కాఫీ ఎల్లప్పుడు సిద్ధముగా ఉంటాయి
అన్ని చోట్లకు దగ్గరగా నగర మధ్యన వున్నది
అతి సమంజసమైన చార్జీలు
మోజంజాహి మార్కెట్, హైదరాబాద్.
(B.N.P.)

ఆంధ్రజనత

Iris Inks for ALL PENS IN FIVE COLOURS
ఐరిస్ సిరాలు
ఫౌంటెన్ కలాలకు చాలా మంచివి.
తయారు చేయువారు:
Research Chemical Laboratories
Post Box No. 913, Madras.
RECHLAB'S Iris INK

200773

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

సంపుటి 4 | హైదరాబాద్, మంగళవారం 9-12-1958 | సంచిక 157

పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయంపై లోక్‌సభలో విమర్శ

విదేశ వ్యవహారాలపై చర్చ సందర్భంగా పలువురు సభ్యుల ఆందోళన ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 8

లోక్‌సభలో ఈ రోజున జరిగిన విదేశ వ్యవహారాల చర్చలో భారత-పాకిస్తాన్ సంబంధాలు అందులో ప్రత్యేకించి సరిహద్దు సంఘటనలు ప్రముఖస్థానాన్ని ఆక్రమించినవి.

ఈ సందర్భంలో పాకిస్తాన్‌కు ఇంకా ఇప్పటికీ సైనిక సహాయం చేస్తూనే ఉన్నందుకు అనేకమంది సభ్యులు అమెరికాను తీవ్రంగా విమర్శించారు.

కాంగ్రెస్ సభ్యుడు ఆచార్య ఎన్. జి. రంగా మాట్లాడుతూ, ప్రపంచమంతటా ప్రజాస్వామ్యాన్ని సంరక్షించటానికి, అభివృద్ధి పరచటానికి కంకణం కట్టుకున్న అమెరికా భారతదేశానికి డాలర్లు, పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరాచేస్తూ పరస్పర విరుద్ధమైన విధానాన్ని అవలంబించటం శోచనీయమని అన్నారు. ఈ వినాశకరమైన విధానానికి స్వస్తిచెప్పాలని ఇండియా అమెరికాను హెచ్చరించినది. ఇకముందు కూడా అలాగే హెచ్చరిస్తుఉంటుంది అని ఆయన అన్నారు.

సైనిక పరికరాల సరఫరా విషయంలో భారతదేశం రష్యా సహకారాన్ని ఆర్థికపరమైనదని కూడా శ్రీ రంగా అన్నారు.

శ్రీ జోచిం ఆల్వా (కాంగ్రెస్) పాకిస్తాన్ వ్యవహారాలలో అమెరికా ఎప్పటికప్పుడు జోక్యం కలుగజేసుకొంటూ వారికి ప్రోత్సహం ఇవ్వకుండా ఉన్నట్టయితే అక్కడ సైనిక ప్రభుత్వం ఏర్పడేదే కాదని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ డాంగే పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయాన్ని ఇస్తూనే ఉన్నందుకు తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా అంతర్జాతీయ సమస్యలపై భారత ప్రభుత్వం అమెరికా, బ్రిటన్‌లపట్ల అనుసరిస్తున్న విధానాన్ని మార్చుకోవాలని, అయితే అందరితోను స్నేహ,సుహృద్భావపూరిత సంబంధాలు ఉంచుకొనటం మన అంతర్జాతీయ విధానం గనక ఈ దేశాల పట్ల అలాటి భావాన్నేగల్గి ఉంటే, తమకేమీ అభ్యంతరం లేదని, కాని ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా ఈ వైఖరిలో కొంత మార్పు ప్రదర్శించటం అవసరమని అన్నారు.

"అమెరికా నుంచి ఆర్థిక సహాయం తీసుకొని భారతదేశం తన విధానాలను మార్చుకొన్నదని నేను అనటంలేదు. కాని ఆ సహాయాన్ని తీసుకొనటంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని మాత్రం కోరుతున్నాను అని కూడా ఆయన అన్నారు.

హిందూమహాసముద్రంలో అమెరికా ఒక ప్రత్యేక దళాన్ని నెలకొల్పాలని సంకల్పించినట్టు తెలుస్తున్నది. గనక ఈ విషయంలోకూడా చాలా జాగ్రత్తగా ఉండాలని శ్రీ డాంగే అన్నారు.

శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ (జనసంఘ్) కూడా పాకిస్తాన్‌కు సైనిక సహాయమిస్తున్నందుకు అమెరికాను తీవ్రంగా విమర్శించారు. అమెరికా పాకిస్తాన్ హామీలతో తృప్తిపడి కూర్చోరాదని కూడా ఆయన అన్నారు.

రైళ్ళలో అనవసరంగా అలారం గొలుసు లాగితే జైలు శిక్ష

లోక్‌సభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబర్ 8

అనవసరంగా అలారం గొలుసులాగి రైళ్ళను ఆపివేసిన వారికి ఇకముందు జైలు శిక్ష విధించ బడుతుంది.

ఇందుకు సంబంధించిన ఒక బిల్లును రైల్వేమంత్రి శ్రీ జగజీవన్ రామ్ నేడు లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. ఈ బిల్లు భారతీయ రైల్వేల చట్టాన్ని సవరించటానికి ఉద్దేశించ బడింది. ఈ బిల్లు ప్రకారం అనవసరంగా అలారం గొలుసులాగి, రైలును ఆపివేసి నట్టయితే ప్రస్తుతం వరకే 50 రూపాయలు జరిమానాకాకుండా మూడు నెలలజైలు శిక్ష లేక, 250 రూపాయల జరిమానా లేక జరిమానా, శిక్ష రెండూ విధించబడతాయి.

ఇంతేకాక ఈ బిల్లు టికెట్టు లేకుండా రైలు ప్రయాణం చేసే వారికి, అక్రమంగా రైళ్ళలో వస్తువులు అమ్మే వారికి, రైల్వేసిబ్బంధిపై చేయిచేసుకొనే వారికి అధిక శిక్షలు విధిస్తున్నది.

అసెంబ్లీ సభ్యుల ప్రశ్నలు

సమాధాన మివ్వటంలో ఆలస్యం పనికిరాదని ప్రభుత్వానికి స్పీకర్ హెచ్చరిక

హైదరాబాద్, డిసెంబర్ 8

సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెప్పటంలో ప్రభుత్వం అమితంగా ఆలస్యం చేయటం పట్ల స్పీకర్ శ్రీ కాళేశ్వరరావుగారు నేడు తమ అసమ్మతిని వెల్లడించారు.

నేటి ప్రశ్నోత్తరాల సమయంలో 20 ప్రశ్నలకు మాత్రమే సమాధానం ఇవ్వటం జరిగింది. మామూలుగా 30 ప్రశ్నలకు సమాధానమివ్వవలసి ఉంది. చాలాకాలంక్రితం తాముఅడిగిన ప్రశ్నలకు ఇంత వరకు సమాధాన మివ్వబడటం జరగలేదని కొందరు సభ్యులు ఫిర్యాదుచేసినట్టుకూడా పై సందర్భంలో స్పీకర్ అన్నారు.

తాము అడిగిన ప్రశ్నలకు సకాలంలో తగిన సమాధానాలు పొందటమన్నది సభ్యుల హక్కు అయి ఉన్నదని చెబుతూ, అది గమనించి, ప్రభుత్వం వారి హక్కులను రక్షించటానికి తగిన చర్య తీసుకోవాలని శ్రీ కాళేశ్వరరావుగారు కోరారు.

శాసన సభలో జరిగే ప్రశ్నోత్తరాలు ప్రజా స్వామిక పద్ధతిలో పనిచేసే ప్రభుత్వానికి ఒక ముఖ్య లక్షణమని, వాటిద్వారానే ప్రభుత్వ వ్యవహారాలు ప్రజకు తెలుస్తూ ఉంటాయని కూడా ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 8

ఫ్రెంచిప్రధాని జనరల్ డిగాల్ ఆదివారంగిక రాయబారి ఎం. ఆండ్రే మాల్రాక్స్ నేడక్కడినుంచి టోక్యో ప్రయాణమై వెళ్ళారు.

సైనిక ప్రభుత్వ స్థాపనవల్ల వచ్చిన నూత్న పరిణామాలు

ఉభయ దేశాలమధ్య సమస్యల పరిష్కారం మరింత క్లిష్టమైనదని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 8

పాకిస్తాన్‌లో సైనిక శాసనం నెలకొల్పబడటంతో భారత-పాకిస్తాన్ సమస్యల పరిష్కారం మరింత కష్టసాధ్యంగా మారినవని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో అన్నారు. దీనికి ఆయన రెండు కారణాలు చూపారు.

ప్రధాని చూపిన ఆ రెండు కారణాలు ఇవి: మొదటిది సైనిక శాసనం ఏర్పడటంతో ప్రభుత్వ చర్యలను అదుపులో పెట్టడానికి ఉండే ఏర్పాట్లు తొలగిపోయి,పరిపాలకులకు ఏ క్షణంలో ఏవిధంగాతోస్తే ఆ ప్రకారంగా చర్యలు తీసుకునేఅవకాశం ఏర్పడింది. రెండవది పాకిస్తాన్‌లోసైనికశాసనంనెలకొల్పబడిన తర్వాత సైన్యాధ్యక్షుడు, అంతకు ముందైతే సైన్యాధ్యక్షుడు అధికారంలో ఉన్న ప్రముఖ వ్యక్తులు తాము పొందుతున్న సైనిక సహాయం భారతదేశానికి వ్యతిరేకంగా ఉపయోగించటానికేనని ప్రకటిస్తున్నప్పటికీ ఇంకా వారికి సైనిక సహాయం లభిస్తూనే ఉన్నది.

లోక్ సభలో విదేశ వ్యవహారాల చర్చనుప్రారంభిస్తున్న ప్రధాని నెహ్రూ భారతదేశంలో పాకిస్తాన్ యుద్ధానికి దిగుతుందనితానన్నకోవటంలేదని మళ్ళీ సారి అన్నారు. కాని ఇంకా ఇలా అన్నారు: "అయితే ఈవిషయంలో ఎవ్వరూ అజాగ్రత్తగా ఉండటానికి వీలు లేదు. ఈసైనికసహాయంద్వారా తగు చర్యలు తీసుకోవటం, లేక, బరువును పైన వేసుకోవటం అవసరం."

బాగ్దాద్‌కూటమి, ఆగ్నేయాసియా కూటమిలాటి సైనిక ఒడంబడికలు "పూర్తిగా విఫలమైనాయని." ఈ ప్రాంతాలలో భద్రతను నెలకొల్పటానికివీటిలో అవి భద్రతాసాహిత్య వాతావరణాన్ని సృష్టించినవని ప్రధాని పునరుద్ఘాటించారు.

ఇటీవల ప్రపంచంలో జరిగిన సంఘటనలను క్లుప్తంగా సమీక్షిస్తున్న సందర్భంలో శ్రీ నెహ్రూ ఘానా, గినీలు యూనియన్ ఏర్పాటు చేసుకోవటానికి నిర్ణయించినందుకు ప్రశంసలు తెలిపారు. ఆఫ్రికాలో ఏ దేశానికి ఆ దేశం స్వతంత్రంగా ఉండటానికి బదులు పెద్ద పెద్ద ఫెడరేషన్‌లు ఏర్పడటం మంచిదని

(మిగతా 4వ పేజీలో)

జనవరి మధ్యలో మార్షల్ టిటో ఇండియా ఆగమనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో వచ్చే జనవరి మధ్యలో ఢిల్లీకి చేరుకోగలరని భావించబడుతున్నట్టు నేడిక్కడ అధికారింగా తెలిసినది.

భారతదేశంలో మార్షల్ టిటో వారంరోజులు పర్యటిస్తారు.

జామీన్‌పై లక్ష్మణ దాసు విడుదల

హైదరాబాదు, డిసెంబరు 8

సచివాలయ భవనం ముందు నిరాహార దీక్షకు పూనుకున్నందుకు నిన్న అరెస్టు చేయబడిన ఆంధ్రప్రదేశ్ రహదార్ల ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ లక్ష్మణదాసు ఈ రోజున జామీన్‌పై విడుదల చేయబడినాడు.

విడుదల అనంతరం లక్ష్మణదాసును రవాణామంత్రి ఇంటికి ఊరేగింపుతో తీసుకొని వెళ్ళటం జరిగింది. పోలీసులు ఆయనను మళ్ళీ అరెస్టుచేశారు. కాని మేజిస్ట్రేట్ ఉత్తర్వుపై విడుదలచేశారు.

జకార్తాలో రాష్ట్రపతికి ఘన స్వాగతం

ఉభయ దేశాలమధ్య చిరకాలంగా సాగివస్తున్న స్నేహ సంబంధాలు దృఢపడగలవని ఆశాభావం

జకార్తా, డిసెంబర్ 8

ఇండొనీషియాలో 12 రోజులు అధికార పర్యటన జరపటానికిగాను రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు జకార్తా వచ్చారు.

ఇండొనీషియా రాష్ట్రపతిని సకల రాజలాంఛనాలతో ఆహ్వానించినది. ఎనిమిది జెట్ ఎమ్.ఐ.జి. యుద్ధ విమానాలురాష్ట్రపతి విమానాన్ని ఎదుర్కొని విమానాశ్రయానికి తీసుకొని వచ్చినవి. రాష్ట్రపతి ప్రయాణిస్తున్న భారత వైమానికశాఖవైకౌంట్ విమానంసరిగా 10-15 గంటలకు (భారత కాలమానం) జకార్తా విమానాశ్రయంలో దిగినది.

విమానాశ్రయంలో నుంచి దిగి ఎర్రనిముఖమల్ తివాసీపై నడుస్తూఅధ్యక్షుడుసుకర్ణో స్వాగతాన్ని అందుకొనటానికిరాష్ట్రపతి వెడుతుండగా21 ఫిరంగులుప్రేల్చబడినవి.

పొడుగాటి సిల్కు దుస్తులు ధరించిన యువతీయువకులు కాగడా ఆకారంగల పాకులను చేతపట్టుకొని దేశాచార ప్రకారం రాష్ట్రపతికి స్వాగతమిచ్చారు. రాష్ట్రపతికి అనేక పూలమాలలు కూడా సమర్పించ బడినవి.

జావాకు చెందిన ఒక సంగీత దళం మంగళ వాద్యాలు వాయించినది.

హిందీలోను, ఇంగ్లీషులోను రాష్ట్రపతి చేసిన ప్రసంగలో ఇండొనీషియం, భారత దేశాల మధ్యప్రాచీన కాలం నుంచి ఉన్న సంబంధాలను వివరించారు.

ఆయన ఇలా అన్నారు:

"మేపూర్వీకులును ఎరుగుదుము. ఈ ప్రాచీన సంబంధాలు మధ్యలో ఉభయ దేశాలు ఒక చారిత్రక ప్రమాదంలో చిక్కుకొన్న కారణంగా కొంతకాలం వరకు విచ్ఛిన్నమైనవి. ఇప్పుడు మన ఉభయ దేశాలు స్వతంత్రమైనవి. తిరిగి పాత సంబంధాలను పునరుద్ధరించుకోవచ్చు. అందుచేతే నేను యాత్రికుడనై ఈ దేశానికి వచ్చాను."

తమ స్వాగతోపన్యాసంలో ఇండొనీషియా అధ్యక్షుడు సుకర్ణో రాష్ట్రపతి ప్రసాద్ కేవలం తమ దేశాన్ని చూడటానికి వచ్చిన ఒక ప్రముఖ నాయకుడే కాదనీ సహోదరుని వంటి వారని కూడాననని అన్నారు.

జకార్తా నగర వీధులలో రాష్ట్రపతి మార్గానికి ఇరువైపులా వేలాదిమంది ప్రజలు నిల్చుని హర్షధ్వానాలు చేశారు ఉత్సాహంతో మైమరచిపోతున్న ఈ ప్రజానీకంలో వందలాదిమంది భారతీయులుకూడా కన్పించారు. (ఇండొనీషియాలో 20 వేలమంది భారతీయులు ఉన్నారు.) రాష్ట్రపతి స్వతంత్ర భవనంలో మకాం చేస్తున్నారు.

విచక్షణారహితంగా ఆర్డినెన్సులు జారీచేయటంపై అసెంబ్లీలో నిశిత విమర్శ

హైదరాబాద్, డిసెంబర్ 8

గత సెప్టెంబర్ మాసంలోజరిగిన శాసనసభ రద్దుకాకముందు సమావేశాలను ఆపివేయటం పట్ల, ఆ తరువాత కొన్ని ఆర్డినెన్సులను జారీ చేయటం పట్ల తమకు గల అసంతృప్తిని ఆంధ్రప్రదేశ్ శాసన సభలోని ప్రభుత్వ సభ్యులు, ప్రతిపక్షీయులు కూడా నేడు అసెంబ్లీలో వెల్లడి చేశారు.

పై చర్య ప్రభుత్వానికి గల అధికారాన్ని దుర్వినియోగం చేయటంగా కొందరు సభ్యులు పేర్కొన్నారు.

దానిమీద, స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు మాట్లాడుతూ, అత్యంతావసర కారణాలు లేనిదే సమావేశాలను ఆపివేయటం సమంజసం కాదన్న సభ్యుల అభిప్రాయాన్ని మంత్రివర్గం గమనించాలని, ఆ సమావేశాలు ఆపివేయబడిన అనంతరం జారీ చేయబడిన ఆర్డినెన్సులను, ఆ తరువాత జరిగే తొలి సమావేశంలో సభ్యులకు నివేదించుకోవటం జరగాలని సలహా యిచ్చారు.

గత సెప్టెంబర్ చివరి వారంలో అసెంబ్లీ సమావేశాలు ఆపివేయబడిన అనంతరం గవర్నర్ జారీచేసిన ఆర్డినెన్సులను తొలగించే బిల్లుల పరిశీలనను గురించిన కార్యక్రమాన్ని గమనించిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వల్లూరిసుబ్బారావుగారు పై విషయాన్ని నేటి సభలో చర్చకు తీసుకు వచ్చారు.

శ్రీ సుబ్బారావుగారు ఇలా అన్నారు:

"గత సమావేశానంతరం 4 ఆర్డినెన్సులు జారీ చేయబడినాయి. మరో 8 రోజులలో గత సమావేశం జరుగనున్నదనగా ఒక ఆర్డినెన్సు జారీ చేయబడ్డది. ఆ ఆర్డినెన్సులు కూడా ఏమంత అత్యవసర విషయాలకు సంబంధించినవి కావు. దానివల్ల ప్రభుత్వాధికారం దుర్వినియోగం చేయబడినట్టు స్పష్టంగా తేలుతున్నది."

అనంతరం ప్రతిపక్షనాయకుడు శ్రీ పి. సుందరయ్యగారు ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"ఆర్డినెన్సు లన్నవి అసాధారణ పరిస్థితులలోను, అత్యవసర సందర్భాలలోను మాత్రమే జారీ చేయబడాలి. పైన పేర్కొన్న నాలుగు ఆర్డినెన్సులు ప్రామాణికమైన కొలతలను, రూనికలను అమలుపరచటానికి, అమ్మకం పన్నులు, ఖాదీ, గ్రామ పరిశ్రమలకు, హైదరాబాద్, సికింద్రాబాద్ పురపాలక సంఘాలకు సంబంధించినవి.

ప్రామాణికమైన కొలతలకు, తూకాలకు సంబంధించిన సమూనా బిల్లును కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి పంపిన నెలలయింది.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆగస్టులో సమావేశమై ఉండనే ఉన్నది ఆ బిల్లును ఆ అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదాన్నిపొందితే సభను ఆపు చేయటం, ఆర్డినెన్సును జారీచేయటం అన్న అవసరం కలిగేదే కాదు. ప్రమాణికమైన కొలతలు, తూకాలు అక్టోబరు 1 వ తేదీన అమలుజరపవలసి ఉన్నాయి. ఆ గడువుసమీపించేవరకు ఆశాఖలు చాటిమాటనేయెత్తకుండా, చివరి ఘడియల్లో ప్రభుత్వం తన అధికారాన్ని దుర్వినియోగం చేసుకోవలసిన స్థితిని కల్పించినాయి.

ఇంకొక ఆర్డినెన్సుఉన్నది. అది, ప్రస్తుత సమావేశానికి నోటీసులు పంపిన అనంతరం జారీచేయబడినది. ఆర్డినెన్సులు జారీచేయటానికి అనుపుగా, శాసనసభ సమావేశాలను ఆపు చేయటానికి రాజ్యాంగ సూత్రాలలో ప్రభుత్వానికి అవకాశం ఉన్న మాట అయితే వాస్తవమే; కాని, మామూలుగా అదలా జరుగ వలసిన పనికాదు. శాసన సభను నిర్లక్ష్యం చేయటంగాను; ఉన్న అధికారాన్ని దుర్వినియోగం పరచుకోవటంగాను మాత్రమే అదిప్పుడు భావింపబడ వలసి ఉంటుంది.

ప్రస్తుత సమావేశం ప్రారంభమైన రోజున అసలిఆర్డినెన్సులకు సంబంధించిన నివేదిక సభ్యులకు అందచేయబడి ఉండ వలసినది. చివరకు అది కూడా జరగలేదు.

మనకు అధిక సంఖ్యాక బలం ఉన్నదిగదా అని, ఏ బిల్లు కావాలంటే ఆ బిల్లును ఆమోదింప చేయగలం అని అనుకోవటం, మాత్రం ప్రభుత్వానికి తగిన పనికాదు.

అనంతరం స్వతంత్రపక్ష నాయకుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ, జారీచేయబడిన 12 రోజు

(మిగతా 4 వ పేజీలో)

మహర్షి రాజెన్‌బాబు

కౌలాలంపూర్, డిసెంబర్ 7

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ గౌరవార్థం నేడిచట జరిగిన విందులో సిస్టర్ మంగలంఅనే ఒక భారతీయ యువతి ఆయన ముందు సాగిలపడి ఆయన పాదాలను ముద్దుపెట్టుకున్నది.

సిస్టర్ మంగలం, కౌలాలంపూర్‌లో నిర్వహింపబడే పవిత్ర జీవితసంఘ అనాథాశ్రమానికిచెందిన యువతి. ఆమె పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, "రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌ను ఒక గొప్ప మత గురువుగా నేను గౌరవిస్తాను" అని అన్నది.

"రాజెన్‌బాబు భారత దేశానికి అధ్యక్షులు. ఆయనవంటి మహర్షికి ప్రణామం చెయ్యాలన్నది నా జీవితవాంఛ" అనికూడా సిస్టర్ మంగలంఅన్నది.

ఒకహోటలోజరిగిన విందుకు సుమారు 700 మంది అతిథులు హాజరైనారు. అచట భారతీయులనేకులు రాష్ట్రపతికి పరిచయం చేయబడ్డారు.

నిర్లక్ష్యం చేయబడుతున్న చార్‌మినార్

కేంద్ర ప్రభుత్వానికి నగర మేయర్ ఫిర్యాదు

హైదరాబాదు, డిసెంబరు 8

హైదరాబాద్ నగరానికి మకుటాయమానంగా ఉన్న చరిత్రాత్మకమైన చార్మినార్ కట్టడాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, దాని నిర్వహణపట్ల ఏమాత్రం శ్రద్ధవహించటంలేదని నగర మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు.

చార్మినార్ నగరంలో అతి పురాతనము, సుందరము అయిన కట్టడమని, ప్రజలకు గర్వకారణంగా ఉన్నదని, దీనిని కేంద్ర ప్రభుత్వంవారు జాతీయ కట్టడాలలో చేర్చుటం ఎంతైనా సమంజసంగా ఉన్నదని శ్రీ ముదిరాజ్ అన్నారు.

అయితే జాతీయకట్టడాలలో చేర్చిన తర్వాత దీనిని చక్కగా పోషించి, కాపాడుతారని భావించబడిందని ఆయన అన్నారు.

కాని, అలా కాక, ఇది పూర్తిగా నిర్లక్ష్యం చేయబడటం, నిర్వహణ విషయంలో అధికార్లు ఏ మాత్రం శ్రద్ధ చూపకపోవటం, తగు కట్టుదిట్టాలు లేకుండా విచక్షణా రహితంగా దీనిలోకి ప్రేక్షకులనువదలటం ఇప్పుడు చూస్తున్నాం. పనిలేనివారు చాలా మంది వచ్చి దీనిలో తిష్ఠవేసి కూర్చుని ఉండటం ఎప్పుడు కన్పిస్తూ ఉంటుంది. కొందరు ప్రేక్షకులు గడియారాలను చెడగొట్టారు. దీని దక్షిణ భాగం వానవల్ల దెబ్బతినటం కూడా జరుగుతున్నది. అని ఆయన అన్నారు.

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఈ విషయంలో వెంటనే జోక్యం కలుగజేసుకొని దీని మరమ్మతుకు ఉత్తర్వులు జారీ చేసి, ప్రేక్షకుల శాసనాలను క్రమబద్ధం చేయటానికి తగు కానలను ఏర్పాటు చేయాలని మేయర్ కోరారు.

హైదరాబాద్ నగరంలో అతి పురాతనము, సుందరము అయిన కట్టడమని, ప్రజలకు గర్వకారణంగా ఉన్నదని, దీనిని కేంద్ర ప్రభుత్వంవారు జాతీయ కట్టడాలలో చేర్చుటం ఎంతైనా సమంజసంగా ఉన్నదని శ్రీ ముదిరాజ్ అన్నారు.

అయితే జాతీయకట్టడాలలో చేర్చిన తర్వాత దీనిని చక్కగా పోషించి, కాపాడుతారని భావించబడిందని ఆయన అన్నారు.

కాని, అలా కాక, ఇది పూర్తిగా నిర్లక్ష్యం చేయబడటం, నిర్వహణ విషయంలో అధికార్లు ఏ మాత్రం శ్రద్ధ చూపకపోవటం, తగు కట్టుదిట్టాలు లేకుండా విచక్షణా రహితంగా దీనిలోకి ప్రేక్షకులనువదలటం ఇప్పుడు చూస్తున్నాం. పనిలేనివారు చాలా మంది వచ్చి దీనిలో తిష్ఠవేసి కూర్చుని ఉండటం ఎప్పుడు కన్పిస్తూ ఉంటుంది. కొందరు ప్రేక్షకులు గడియారాలను చెడగొట్టారు. దీని దక్షిణ భాగం వానవల్ల దెబ్బతినటం కూడా జరుగుతున్నది. అని ఆయన అన్నారు.

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఈ విషయంలో వెంటనే జోక్యం కలుగజేసుకొని దీని మరమ్మతుకు ఉత్తర్వులు జారీ చేసి, ప్రేక్షకుల శాసనాలను క్రమబద్ధం చేయటానికి తగు కానలను ఏర్పాటు చేయాలని మేయర్ కోరారు.

ఒక్కొక్కటి 400 అడుగుల ఎత్తుగల "మినార్లు" కల ఈ చార్‌మినార్ 500 సంవత్సరాలక్రితం ఈ నగరానికి పునాది వేసినప్పుడు గోల్కొండ సుల్తాన్ మహమ్మద్ కులీకుతుబ్ షాచే నిర్మించబడింది. నగరంలో ముఖ్యమైనదీ విలువైన వస్తువులలో ఇదొక్కటి. ప్రతిరోజు అనేక మంది ప్రేక్షకులు దీనిని సందర్శిస్తూ ఉంటారు. దీనిని జాతీయ కట్టడంగా ప్రకటించినప్పటి నుండి ఇది కేంద్ర ప్రభుత్వ ఆధీనశాఖ యాజమాన్యంలోకి తీసుకోబడింది.

వివిధ పద్దుల క్రింద ఖర్చులకు అదనపు డిమాండ్లు

ఎగువ సభలో ఆర్థిక మంత్రి ప్రతిపాదన

హైదరాబాద్, డిసెంబరు 8

టాటా లోకోమోటివ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కంపెనీలో సుమారు 9 లక్షల 22 వేల రూపాయల ఖర్చుతో 9,227 సాధారణ వాటాలు కొనటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఇందుకుగాను 100 రూపాయల టోకన్ సప్లిమెంటరీ గ్రాంటును మంజూరు చేయాలని రాష్ట్ర శాసనసభ ఈ రోజున కోరబడింది. వర్తమాన సంవత్సరానికి సప్లిమెంటరీ గ్రాంటులను మంజూరు చేయాలని కోరుతున్న డిమాండ్లను ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఎగువ సభలో నేడు ప్రతిపాదించారు.

టాటాలోకోమోటివ్, ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ కంపెనీ వారు ఇటీవలనే 100 రూపాయలు విలువ చేసే మూడు లక్షల సాధారణ షేర్లను కొత్తగా జారీచేసి తమ వాటాల పెట్టుబడిని ప్రస్తుతపు ఏడుకోట్ల రూపాయలనుంచి 10 కోట్లకు పెంచటానికి నిర్ణయించినది. పూర్వపు హైదరాబాదు ప్రభుత్వానికి

(మిగతా 4 వ పేజీలో)



సోల్ ఏజెంట్లు: ఎమ్. ఎమ్. ఖంభట్‌వాలా, అహమదాబాద్-1
ఏజెంట్లు: పి. నరోత్తమ్ అండ్ కో., బొంబాయి-2.

ఎగుమతులకు సంబంధించిన అన్ని వివరాలకు: ఎమ్. ఎమ్. ఖంభట్‌వాలా, అహమదాబాద్-1 కి వ్రాయండి.
పబంట్లు: పటేల్ అండ్ కో., కింగ్స్‌వే, సికింద్రాబాద్.

విశాలాంధ్ర సంవత్సరం

మంగళవారం, డిసెంబర్, 9,1958
కార్తీక బహుళ చతుర్థశి
చతుర్థశి రా॥ 12-59
విశాఖ వా॥ 10-55
వర్జ్యం మ॥ 2-40 మొ॥ 4-10 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదకవర్గం 4303
మేనేజ్‌మెంట్ 4950

మంగళవారం, డిసెంబర్ 9, 1958

ప్రమాదకరమైన ధోరణి

శాసనసభ సమావేశం జరగని సమయంలో నాలుగు ఆర్డినెన్సులను జారీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అసెంబ్లీ సభ్యులు నిశితంగా విమర్శించటంలో ఆశ్చర్యం లేదు.

రాజ్యాంగ రీత్యా ప్రభుత్వానికి ఆర్డినెన్సులను జారీ చేసే అధికారం ఉన్నమాట నిజమే. కాని ఈ అధికారాన్ని అత్యవసర పరిస్థితుల్లో కాని ప్రయోగించరాదు. ఇష్టం వచ్చినప్పుడల్లా ప్రభుత్వం ఆర్డినెన్సులను జారీ చేయటం ద్వారా శాసనాలను అమలు పరుస్తూ ఉంటే, ఇక శాసన సభ లెందుకు? ఫలానా ఆర్డినెన్సు సమర్థనీయమా కాదా అన్న విషయం దానిని జారీ చేయటం అత్యవసరమా అన్న విషయంపై ఆధారపడి ఉంటుంది. ఆర్డినెన్సును వెంటనే జారీ చేయకపోతే అతి తీవ్ర పరిణామాలు సంభవించగలవన్న పరిస్థితి ఏర్పడితేనే గాని, సదరు చర్య సమర్థనీయం కాజాలదు. అట్టి సందర్భాలు నూటికి కోటికి ఏ ఒక్కటో ఉంటాయి. పదే పదే ఆర్డినెన్సులను జారీ చేయటం జరిగితే, ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లే కాగలదు.

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నాలుగు ఆర్డినెన్సులలో నుచ్చుకి ఒక్కటైనా రాజ్యాంగంలో నిర్దేశించబడిన అత్యవసర పరిస్థితులను పురస్కరించుకొని జారీ చేయబడినట్టిది కాదని సభ్యులు గట్టిగా వాదించారు. సభ్యులు పేర్కొన్న ఆర్డినెన్సులు నాలుగింటిలో ఒకటి ప్రామాణికమైన తూనికలు, కొలతలకు, రెండవది అమ్మకం పన్నుకు, మూడవది ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు స్థాపనకు, నాల్గవది హైదరాబాద్, సికింద్రాబాద్ కార్పొరేషన్లకు సంబంధించినవి. ఇవి కొంపలంటుకుపోయే విషయాలు కావని, మామూలు పద్ధతిలో, శాసనసభ సమావేశంలోనే వాటిని అమలు పరచే నిమిత్తం బిల్లులను ప్రవేశపెట్టడానికి తగినంత అవకాశం ఉన్నదని సభ్యులు వాదించారు. పైగా, వీటిలో ఒకటి ఇక అసెంబ్లీ ఎనిమిది రోజులకు సమావేశ మౌతుందనగా జారీ చేయబడినది. మరొకటి అసెంబ్లీ సమావేశం ముగిసిన తర్వాత అమలు పరచబడినది. ఖాదీ బోర్డుకు సంబంధించిన ఆర్డినెన్సు రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఒక కారణాన్ని పేర్కొన్నారు. ఖాదీ బోర్డు నిర్మాణం జరగకపోతే, కేంద్ర ప్రభుత్వ గ్రాంటులు మనకు లభించేవి కావని ఆయన అన్నారు. ఇది నిజమే. కావచ్చు. కాని ప్రభుత్వం ఈ విషయాన్ని ముందుగానే ఊహించి, సకాలంలో బిల్లును సిద్ధంచేసి, శాసనసభ ఆమోదాన్ని పొంది ఉన్నట్లయితే, ఆర్డినెన్సును జారీ చేయవలసిన అవసరం ఏర్పడి ఉండేది కాదు. ఖాదీ బోర్డుకు సంబంధించిన ఆర్డినెన్సును సమర్థించటానికి మంత్రిగారు పేర్కొన్న కారణం సహేతుకం కాకపోగా, తక్కిన మూడు ఆర్డినెన్సులను ఆయన ఏ విధంగాను సమర్థించలేక పోయారన్నది ఈ సందర్భంలో గమనార్హం.

పైన పేర్కొన్న ఆర్డినెన్సులను జారీ చేయటంలో ప్రభుత్వానికి ఎట్టి దురుద్దేశం లేదని ప్లానింగ్ మంత్రి శ్రీ బసవరాజుగారు అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వానికి దురుద్దేశాలను అంటకట్టడం సబబు కాదన్నది నిజమే. ఇది దురుద్దేశంతో జరిగిన పని అని ఎవరూ అనలేదుకూడా. ఇంతకీ అసలు విషయం ఏమిటంటే చేయవలసిన పనినిసకాలంలో, సక్రమ పద్ధతిలో, చేయకపోవటం వల్ల గత్యంతరం లేక ఆర్డినెన్సులను జారీ చేయవలసి వచ్చినది. ఆర్డినెన్సు అధికారం ఉన్నదికదా అని సమయం మించే వరకు అత్యవసర శాసనాల గురించి అధికారులు ఆలోచించక పోవటం వల్లనే ప్రభుత్వం తీవ్ర విమర్శకు గురి కావలసి వచ్చినది. ప్రభుత్వం ఈ ధోరణిని అరికట్టడం అత్యవసరం. ఎందుచేతనంటే, చీటికీ మాటికీ ఆర్డినెన్సులను జారీ చేయటం ప్రజాస్వామ్యం అని పించుకోదు.

టాగూర్ శత జయంత్యుత్సవాలు
ప్రత్యేక పుస్తకాల ప్రచురణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

టాగూర్ శతజయంత్యుత్సవ సందర్భంలో, ఆయన రచనల ప్రచురణ కార్యక్రమం ఎంతవరకూ సాగిందని మొన్న 5వ తేదీన లోక్‌సభలో శ్రీ డి. సి. శర్మ అడిగిన ప్రశ్నకు కేంద్ర శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఉపమంత్రి, శ్రీ మహేశ్‌మోహన్ దాస్ క్రింది సమాధానమిచ్చారు:

1. "పశ్చోత్తర శతి" అన్న రవీంద్రనాథ టాగూరు గేయసంపుటి (వంగ భాషలో ఆయన రచించిన 101 గేయాలు టీకాతో సహా) దేవనాగరిలిపిలో ప్రచురిత మయింది.

2. 500 పాటల దేవనాగరి వ్రాతప్రతి యిప్పుడు ముద్రణలో వుంది.

3. వ్యాసాలూ, ప్రయాణ విశేషాలూ, లేఖలూ, యీ మొదలైన రచనలతో మూడు సంపుటాల ఎడిటింగ్ పని 1958 వ సంవత్సరాంతానికి పూర్తి అవుతుంది.

4. 21 కథానికలను పార్లమెంటు సభ్యుడు, శ్రీ మామా వరేర్కర్ మరాఠీ భాషలోకి అనువదించారు. అది ముద్రణకు సిద్ధంగా వుంది.

5. 21 కథానికలను నేపాలీ భాషలోకి అనువదించే పని చేపట్టారు.

విదేశ మారక చట్టం నిబంధనల ఉల్లంఘన
గత నెలలో 10 కేసులపై తీర్పు

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలో అమలు విభాగం డైరెక్టరేటు 1958 నవంబర్ నెలలో 1947 వ సంవత్సరపు విదేశ మారకం క్రమబద్ధం చట్టం క్రింద పది నేరాలను విచారించితీర్పునిచ్చింది నేరస్థులపై మొత్తం 46,60 రూ.ల జరిమానా విధించారు. ఈ నేరస్థులలో వ్యాపార సంస్థల యజమానులూ, భాగస్వాములూ వున్నారు. ఈ జరిమానాలకు తోడు, విదేశాలలో వారి కాతాలలో జమగా వున్న సొమ్మును స్వదేశానికి తెప్పించుకోవాలని కూడా కొన్ని కేసులలో నేరస్థులను ఆదేశించారు.

పాక్ సైనికులచే సరిహద్దుల అతిక్రమణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8

పాకిస్తాన్, భారత సరిహద్దులను అతిక్రమించటం ఇటీవల అమితమైనట్టుగా ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభకు తెలియజేశారు.

సుప్రీం కోర్టులో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల కేసులు
కేంద్ర ఏజన్సీ సంస్థ ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

సుప్రీం కోర్టు ఎదుట కేంద్రప్రభుత్వం యొక్క, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క కేసులను సమన్వయ పరచి నిర్వహించే కేంద్ర ప్రభుత్వపు కేంద్ర ఏజన్సీ వ్యవస్థలో ప్రస్తుతం 9 రాష్ట్రాలు పాల్గొంటున్నాయి.

ఆ రాష్ట్రాలు ఇవి:- ఆంధ్ర ప్రదేశ్, మద్రాసు, బొంబాయి, ఒరిస్సా, బీహార్, రాజస్థాన్, పంజాబు, మైసూరు; అస్సాం న్యాయ శాఖా మంత్రులు క్రిందటి సెప్టెంబరులో ఢిల్లీలో సమావేశమై రాష్ట్రాలు కూడా యీ పథకంలో పాల్గొనాలని సిఫార్సు చేసిన అనంతరం పై రాష్ట్రాలు అందులో చేరాయి.

కోర్టుల పరిపాలనా వ్యవస్థలో అవినీతి నిరోధించడానికి ప్రతి జిల్లాలో అవినీతి నివారణ సంఘాలను నెలకొల్పాలన్న ప్రతిపాదనకు బీహార్, బొంబాయి, కేరళ, ఉత్తర ప్రదేశ్ లు అంగీకరించాయి. యు. పి., బీహార్ రాష్ట్రాలలోని జిల్లాలలో అవినీతి నివారణ సంఘాలు ఇదివరకే పనిచేస్తున్నాయి.

రాష్ట్ర న్యాయశాఖా మంత్రుల సిఫార్సును అనుసరించి, యు. పి. లో జ్యూరీ పద్ధతి రద్దుచేయబడింది. బొంబాయి రాష్ట్రంలో ఒక బొంబాయి నగరంలో మాత్రమే జ్యూరీ పద్ధతి ఉంది కేరళలో యీ పద్ధతి అమలులో లేదు. ఇతర రాష్ట్రాలు దీనిని రద్దుచేసే విషయంపై పనిచేస్తున్నాయి.

రాష్ట్ర హైకోర్టులలో జడ్జీ పదవులకు నియమించడానికి అర్హులైన వ్యక్తుల జాబితాను దేశవ్యాప్తంగా తయారు చేయడానికి తొలి చర్యలు తీసుకోడం అయింది.

ఈ జాబితాలను కొన్ని రాష్ట్రాలు యింకా తయారు చేయవలసి ఉంది. గవర్నర్లు, ముఖ్య మంత్రులు, రాష్ట్ర హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులతో, సంప్రతించి యీ జాబితాలు తయారు చేస్తారు.

న్యాయశాస్త్రము పట్టీలను తయారు చేసే నిమిత్తం, న్యాయశాఖా మంత్రుల సిఫార్సును అనుసరించి, అభ్యర్థులకు శిక్షణ యిచ్చే పథకాన్ని పునరుద్ధరించడం అయింది.

అభ్యర్థుల శిక్షణ కాల పరిమితి ఆరు నెలల నుంచి ఏడాదికి పొడిగించబడింది. ప్రతి రాష్ట్రం కనీసం 3 ఏళ్ళకొకసారి ఒక అభ్యర్థిని శిక్షణకు పంపవచ్చును.

రాష్ట్ర న్యాయశాఖా మంత్రులు ఢిల్లీలో 1957 సెప్టెంబరులో సమావేశమై, న్యాయ నిర్వహణ సత్వరంగా జరిగేట్టు చూడడం ఎలాగా అనే సమస్యను గురించి దీర్ఘంగా చర్చించారు.

తృతీయ ప్రణాళికలో సాంఘిక సంక్షేమం

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ 23వ సమావేశం యీ నెల 4 వ తేదీన న్యూఢిల్లీలో జరిగింది. ఈ సంస్థ అధ్యర్యం క్రింద సాగుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు సాధించిన ప్రగతిని ఆ సమావేశం పరిశీలించింది. ఈ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలానికి సాంఘిక సంక్షేమ పథకాలను తయారు చేసే విషయాన్ని గురించి ఈ సమావేశం ముఖ్యంగా పరిశీలించింది. ఈ పథకాలు మహిళా, శిశు సంక్షేమానికి సంబంధించినవి. మహిళలకూ, బాలలకూ, వికలాంగులకూ సమగ్రంగా సంక్షేమ కార్యక్రమాలను రూపొందించేందుకు గాను కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ, సమాజాభివృద్ధి మంత్రిత్వ శాఖ, ప్రణాళికా సమితి, కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థల ప్రతినిధులతోను, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతోనూ ఒక కమిటీని నియమించాలని ప్రణాళికా సమితిని కోరాలని యీ సమావేశం నిర్ణయించింది.

సంక్షేమ విస్తరణ కార్యక్రమాల భవిష్యత్తును గురించీ, స్వతంత్ర మహిళా మండలులను యేర్పాటు చేసే విషయాన్ని గురించీ కూడా చర్చలు సాగాయి.

ఈ సంస్థ ప్రారంభించిన శిక్షణానంతర సంస్కరణ కార్యక్రమాలను గురించి ఆ తరువాత చర్చలు జరిగాయి. వీటిని రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దేశీయాంగ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. ఈ పథకం క్రింద సాగిన పురోగతి నిరుత్సాహకరంగా వుందని వారు అభిప్రాయం వెలిబుచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వాలకు తాము చేసే సూచనలు తు. చ. తప్పకుండా అమలు జరిగేట్లు ఆదేశించవలసిందని దేశీయాంగ మంత్రిత్వ శాఖను కోరాలని యీ సంస్థ నిర్ణయించింది. మాండలిక సమితి సమావేశాలలో యీ విషయాలను నక్కరు తీసుకు లేవాలని దేశీయాంగ ముద్రించ కోరాలని కూడా యీసమావేశం నిర్ణయించింది.

కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వ శాఖ, దాని అనుబంధ సంస్థల సహకారంతో సాగుతున్న ఆర్థిక కార్యక్రమం సాధించిన అభ్యుదయం సంతృప్తికరంగా వుందని యీ సంస్థ అభిప్రాయం వ్యక్త పరిచింది.

న్యూఢిల్లీ లేఖ

ఎస్. భట్టర్జీ
(ఆంధ్రజనత ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 4

జనవరిలో నాగపూర్ కాంగ్రెస్ మహాసభ ఐన తరువాత 'అధ్యక్షపదవి నుండి విరమించుకోవాలని శ్రీ ఢేబర్ నిశ్చయించడం వల్ల కొత్త అధ్యక్షులెవరు' అనే విషయమై ఇక్కడ ఊహాగానాలు ముమ్మరంగా ఉన్నాయి. వచ్చే కాంగ్రెస్ మహాసభ ఈ విషయాన్ని తర్చిచూచి, నిర్ణయం చేస్తుందని విశ్వసించబడుతున్నది.

పార్లమెంటు సభా పక్ష గృహాలలో కొన్ని పెద్ద విషయమై చర్చలు జరుగుతున్నవి. ఈ పదవికి మైసూరు మాజీ మంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప, మద్రాసు ఆర్థిక శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, భారత ప్రభుత్వ రాకపోకల శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ అతుల్యఘోష్, బ్యూనియన్ ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిగారల పేర్లు ఈ పదవికి సూచించ బడుతున్నవి. ఈ ఉన్నత పదవిని అలంకరించే అవకాశం ఒక కాంగ్రెస్ అగ్ర నాయకురాలికి యివ్వాలని కొంత మంది భావిస్తున్నారు.

ఐనప్పటికీ, నూతన కాంగ్రెస్ అధినేత దాక్షిణాత్యుడుగా ఉండాలనే భావం సర్వత్రా వ్యాపించి ఉన్నది. ఇలాగే నిర్ణయించబడిన యెడల, శ్రీ నిజలింగప్పగారు కాంగ్రెస్ మహాసభ్యక్షుడయ్యే అవకాశం ఉన్నది.

ం ం ం

తృతీయ ప్రణాళికకు సన్నాహాలు

తృతీయ పంచవర్ష ప్రణాళికకు సన్నాహాలు ప్రారంభమైనవి. ఒక సంవత్సరంలో పథకం తయారవుతుంది.

తృతీయ ప్రణాళిక ఆర్థిక, సాంఘిక లక్ష్యాలు ఎట్టివిగా ఉండాలి అనే విషయమై వివిధ రాజకీయ పక్షాలవారు చర్చిస్తున్నారని పార్లమెంట్ లాబీల ద్వారా తెలుస్తున్నది. శ్రీ ఢేబర్ ఇదివరకే ఒక ప్లానింగ్ ఉప సంఘాన్ని యేర్పరిచి ఉన్నారు. ఈ ఉప సంఘం సమర్పించే నివేదిక, ఏ. ఐ. సి. సి. కాంగ్రెస్ బహిరంగ సమావేశాలలో చర్చించ బడుతుంది.

తృతీయ ప్రణాళికను గూర్చి పి.ఎస్.పి. గూడా చర్చిస్తున్నది. ఈ ప్రణాళిక విషయమై పార్టీ అభిప్రాయాలను నిర్ణయించడానికి ఒక చిన్న కమిటీ యేర్పరచబడిందనీ, ఈ కమిటీలో శ్రీ అశోక్ మెహతా గూడా సభ్యుడనీ తెలుస్తున్నది. ఈ కమిటీ సమర్పించే నివేదికను తరువాత పార్టీ కార్యవర్గం చర్చిస్తుంది.

తృతీయ ప్రణాళిక మొదటి రెండు ప్రణాళికల కంటె ఘనంగా ఉండడం మాత్రమేగాక దేశాభివృద్ధికి నిశ్చితమైన రూపంగూడా యిస్తుంది.

* * *

రాష్ట్రపతి జన్మదినోత్సవం

రాష్ట్రపతి 75వ జన్మ దినోత్సవ సమయాన డిసెంబరు 3వ తేదీనాడు రాష్ట్రపతి భవన కవాటాలు తెరువబడినవి. వేలాది పురుషులు, స్త్రీలు, పిల్లలు ఆనాడు మొగల్ గార్డెన్స్‌కు వెళ్ళి రాష్ట్రపతికి తమ శుభాభినందనలను అందజేశారు.

రాష్ట్రపతికి శుభాభినందనలను అందజేయడానికి మొదట వచ్చిన వారిలో ప్రధాని శ్రీ నెహ్రూ ఉన్నారు. ప్రధాని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌ను ఆలింగనం చేసుకొని ఒక పుష్పగుచ్ఛమును వారికి బహూకరించారు.

రాష్ట్రపతికి గ్రంథాలు, ఖద్దరు, ఫోటోగ్రాఫులు, ఫలాలు, పుష్పాలు ఎల్లకొల్లలుగా బహూకరించబడినవి. రాష్ట్రపతి స్వీయ చరిత్ర ప్రతులు రెండు- ఒకటి మరాఠీ, ఒకటి పంజాబీ - సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ కృష్ణ కృపలానీచే బహూకరించబడినవి. వీటిని అకాడమీ వారు తయారు చేశారు.

రాష్ట్రపతి తమ సహజ మందహాసంతో అందరికీ ప్రత్యభివందనలు చేశారు. నేను వారి దర్శనం చేసినప్పుడు చాలా మంది పార్లమెంటు సభ్యులు వారితో సరససల్లాపాలు ఆడుతున్నారు. ఒక పార్లమెంటు సభ్యుడు విలక్షణమైన ఒక అరటి అంటును తీసుకొని వచ్చి రాష్ట్రపతికి బహూకరించారు. మరొకరు ఉత్తమ జాతి అరటి పండ్ల గెల తీసుకొని వచ్చి వారికి బహూకరించారు. రాష్ట్రపతి ఎంతైనా సంతోషించారు.

ఎర్నాకులం, డిసెంబర్ 8

నార్వే ప్రధాని ఐనార్ గెర్హార్డ్సెన్ నేడు కొచ్చిన్ నుంచి విమానంలో బయలుదేరి బొంగాబాద్‌కు వెళ్లారు.

బోధన్ చేనేత సహకార సంఘం
చతుర్థ వార్షికోత్సవం

నిజామాబాద్, డిసెంబర్ 7

నవంబరు 27వ తేదీ మధ్యాహ్నము 2గంటకు శ్రీరాం హనుమాన్ టాకీసులో బోధన్ చేనేత సహకార సంఘం నాల్గవ వార్షికోత్సవము జరుపబడినది.

ఈ సర్వసభ్య సమావేశమునకు శ్రీ ఇజ్రాయిల్ రెడ్డి గారు (పేండ్లూరు ఇన్‌స్పెక్టరు) అధ్యక్షత వహించారు. అసిస్టెంట్ జోనల్ ఆఫీసరు శ్రీ ఆర్. నర్సయ్య గారు ప్రారంభోపన్యాసము చేస్తూ చేనేత పూర్వపు స్థితిని, ఇప్పటి స్థితిని గల తారతమ్యముల గూర్చి వివరించిరి. ప్రతి పారిశ్రామికుడు తన శక్తికొలది చేనేత పరిశ్రమను అభివృద్ధిపరుస్తూ ప్రజల దృష్టికి ఆకర్షణీయమైన వస్త్రముల ఉత్పత్తి చేయుచు లోకం మెప్పులను పొందవలయునని ఉద్బోధించారు. తరువాత శ్రీ లక్ష్మణ్ రావు వకీలు (మక్తేదారు) గారు తమ ఉపన్యాసంలో నేత పరిశ్రమాభివృద్ధికి ప్రతి సభ్యుడు పాటుపడవలెనని ప్రబోధించారు. ప్రతి మానవుడు సహకార భావముతో నడచిన యెడల సహకార సంఘములు బాగుపడతవనీ, దేశమునకు క్షేమము గలుగునని అన్నారు.

సంఘ కార్యదర్శి శ్రీ పండిత శివలింగంగారు సంఘము యొక్క క్లిష్ట పరిస్థితుల గూర్చియు, ప్రభుత్వం నుండి రానున్న సబ్సిడీ సకాలమునకు రానందున గలుగు ఇబ్బందులను గూర్చియు సభ వారికి తెలిపిరి.

"సంఘములకు రానున్న సబ్సిడీ సకాలమునకు యివ్వనందున ఆర్థిక ఇబ్బందులచేత సంఘములు నడుపుట చాలా కష్టంగా ఉన్నది. కాబట్టి ప్రభుత్వము వారు ఆయా సంఘాలకు రానున్న సబ్సిడీ డబ్బు తొందరగా యిప్పించాలి" అని సభ వారు ఏకగ్రీవముగా తీర్మానించారు.

"ప్రాథమికుల సంఘాలకు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా నుండి అప్పులు లభించగలవని రాష్ట్ర ప్రభుత్వము లోగడ తెలిపియుండెను. కాని ఇంత వరకు రిజర్వు బ్యాంకు అప్పులు లభించక పోవడం వల్లనూ, లోగడ యిచ్చిన వర్కింగ్ క్యాపిటల్ బాపతు అప్పులు తిరిగి చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వము ఒత్తిడి చేస్తున్నందునను, 3వర్యు బ్యాంకు నుండి అప్పు లభించే టంతవరకు కిస్తు చెల్లించుట ఆపవలెను" అని రాష్ట్ర ప్రభుత్వాన్ని మహాసభ వారు ఏకగ్రీవముగా కోరారు.

అటు పిమ్మట సంఘ కార్యదర్శి 1957-58 సంవత్సరమువార్షికనివేదికను చదివి రాబోయే సంవత్సరము ఆదాయ వ్యయముల అంచనా పట్టికను సభ వారికి తెలియ పరిచిరి. వాటిని సభ వారు ఏకగ్రీవంగా ఆమోదించిరి.

తరువాత నూతన కార్య నిర్వాహక వర్గ ఎన్నికలో శ్రీ ఇందమూరి నర్సిములుగారు అధ్యక్షులుగాను, శ్రీ పొడ్డు పోశెట్టిగారు ఉపాధ్యక్షులుగాను శ్రీ పండిత శివలింగంగారు కార్యదర్శిగాను, శ్రీ బండరిపల్లి సైదన్న గారు కోశాధికారి గాను ఎన్నికైనారు. 7 గురితో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకోటమైంది.

వందన సమర్పణలతో సభముగిసినది. అతిథులకు భోజన వసతి చేయబడినది.

హుస్నాబాద్ ఆయుర్వేద మహాసభ

హుస్నాబాద్, డిసెంబరు 5

ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద సంఘం హుస్నాబాద్ శాఖ ద్వితీయ మహాసభ శ్రీ బింగిదుర్గయ్యగారి అధ్యక్షతన జరిగింది. సభలో కేంద్ర సంఘం నుండి విచ్చేసిన శ్రీ హకీం యూసఫ్ రత్నీ గారు (కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు) కేంద్ర సంఘ కార్యదర్శి శ్రీ పండిత వి. సదానందంగారు, శ్రీ పండిత ఖండేరావుగారు, ప్రొఫెసర్ ఖానోజీగారులునూ, హుస్నాబాద్ పంచాయితీఅధ్యక్షులు శ్రీ సి. లక్ష్మీకాంతరావునూ పాల్గొన్నారు. ఈమహాసభకు, 20గ్రామాల ఆయుర్వేద వైద్య ప్రతినిధులు దాదాపు 80 మంది విచ్చేసిరి. ఉదయం 9 గంటలకు ధన్వంతరి ఊరేగింపు, పతాక ఆరోహణము జరిగెను. మధ్యాహ్నం 1 గంట నుండి శ్రీ బింగిదుర్గయ్యగారి అధ్యక్షతన మహాసభ జరిగింది. నివేదికను కార్యదర్శి డా॥ జి. వెంకటయ్యగారు చదివి వినిపించారు. శ్రీ వి. లక్ష్మీకాంతారావుగారి సమక్షమున శాఖా ఎన్నికలు జరిగెను. డా॥ జి. వెంకటయ్యగారు అధ్యక్షులుగాను, శ్రీ బింగి దుర్గయ్యగారు ఉపాధ్యక్షులుగాను, శ్రీ ఆడెపు వెంకటాద్రిగారు కార్యదర్శిగాను, శ్రీ పి. నరసయ్యగారు సహాయ కార్యదర్శిగాను, శ్రీ పుల్లె సుత్తయ్యగారు కోశాధికారిగాను, శ్రీ వి. లక్ష్మీకాంతారావు, శ్రీ ఆడెపు రామయ్య గారలు సలహాదారులుగాను ఎన్నికైనారు. నాయకులు దేశీయ వైద్యమును అభివృద్ధిచేయాలని ఉద్బోధించారు. వారికి గల మూలికల అనుభవములను తెలిపారు. పిమ్మట అధ్యక్షుని అభివందనములతో మహాసభ ముగిసింది.

ఆంధ్ర ప్రదేశ్ భూ సంస్కరణలు
తమిళనాడ్ కాంగ్రెస్ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వివరణ

గోబిచెట్టిపాలయం, డిసెంబర్ 7

భూ సంస్కరణలు అన్నవి స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్ సంకల్పించిన కార్యక్రమంలో ఒక భాగం అని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్నటి దినం ఇక్కడ తమిళనాడ్ కాంగ్రెస్ కమిటీ 45వ మహాసభలో గావించిన ప్రసంగంలో అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి తమిళంలో ప్రసంగించారు. సాలీనా ఐదు వేల నాలుగు వందల రూపాయలు నికరాదాయం వచ్చేభూమిని గరిష్ఠ భూవసతిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించటానికిగల కారణాలను సంక్షిప్తంగా ఆయన వివరించారు.

విద్యా సముపార్జనకు సంబంధించిన ఖర్చు బాగా పెరిగిపోవటం దృష్ట్యా సాలీనా మూడు వేల ఆరు వందల రూపాయలు వచ్చే భూమిపై ఒక మామూలు కుటుంబ బ్రతకటం కష్టం అని ఆయన అన్నారు. గరిష్ఠ భూవసతి ప్రమాణాన్ని అంతమేరకే ఉంచదల్చుకున్న పక్షంలో పైకుటుంబాలలో కనీసం ఒక్కడైనా విద్య నభ్యసించగలగడం కష్టమయి, ప్రస్తుత గ్రామీణ నాయకత్వానికి దెబ్బతగుల వచ్చుకనుక, ప్రభుత్వం తనంతటతానే ఉచిత విద్యా, వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయవలసి ఉంటుందని శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

భూ సంస్కరణలకు సంబంధించిన శాసనాన్ని తల్చుకొని ఎవరికీ భయం అవసరంలేదు. స్వంత వ్యవసాయం చేసి దాని ఫలసాయంమీద బ్రతికే రైతులకు దీనివల్ల ఎటువంటి హానిగాని కలుగదు. పరిమితిని మించి బోలెడంత అదనపు భూమి కలిగిన పెద్ద పెద్ద భూస్వాములు మాత్రమే శాసన దృష్టిలోకి వస్తారని ఆయన అన్నారు.

భూసంస్కరణల విషయంలో అంతా ఆకాంక్షతో ఎదురు చూస్తున్నామని, కాంగ్రెస్ అధ్యక్షుడు, కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం వారు తమ సమ్మతి ప్రకటించినట్లయితే ఆంధ్ర ప్రదేశ్ భూసంస్కరణల బిల్లును సెలక్ట్ కమిటీలో పరిశీలన ముగింపజేసి, కొద్ది రోజుల్లోనే దానిని శాసన రూపంలో వెలువరించగలనని ఆయన అన్నారు.

ప్రత్తి విత్తనాల ఉత్పత్తి దార్ల సంఘం

"ప్రత్తి విత్తనాలు-వాటి నుండి ఉత్పత్తి అయ్యే వస్తువులు" అనే విషయంపై జరిగిన చర్చాగోష్ఠిలో పాల్గొన్న పారిశ్రామికులు, ప్రత్తి నూనె ఉత్పత్తిదార్లు "అఖిల భారత ప్రత్తి విత్తనాల ఉత్పత్తి దార్ల సంఘం" అనే సంస్థను స్థాపించుకున్నారు. ప్రత్తి విత్తనాల నుండి నూనె తీసే పరిశ్రమ క్షేమ లాభాలను కనిపెట్టి ఉండడమూ పారిశ్రామికుల మధ్య సహకార భావం పెంపొందించడమూ, అమూల్యమైన ప్రత్తి గింజల వినియోగ విషయమై శ్రద్ధ వహించడమూ ఈ సంస్థ ఉద్దేశాలు.

నగరంలోని ప్రాంతీయ పరిశోధనాలయం డైరెక్టరు డాక్టర్ హుస్సేన్ జహీర్ సంఘం ప్రథమ సర్వసభ్య సమావేశం ప్రారంభించారు.

వైశ్య యువజన సంఘం

అఖిల భారత వైశ్య యువజన సంఘ వార్షిక సమావేశం మైసూరు రాష్ట్రంలోని రాయచూరులో డిసెంబరు 14వ తేదీన జరుగుతుంది.

మైసూర్ ఎగువ సభ సభ్యుడు శ్రీ కొండా నారాయణప్ప గారు అధ్యక్షత వహిస్తారు. మైసూరు వైశ్య పత్రిక సంపాదకులు, మైసూరు వైశ్య యువజన సంఘాధ్యక్షులు బన శ్రీ గోపాల కృష్ణచెట్టి సభను ప్రారంభిస్తారు.

గ్రామ సేవకులకు బహుమతులు

జిల్లా స్థాయిలో గ్రామ సేవకులను గ్రామాలకు బహుమతులపోటీ మహబూబ్‌నగర్‌లో నవంబరు 16 నుండి 20 వ. తేదీ వరకు నిర్వహించబడింది. షాద్‌నగర్ బ్లాక్‌లోని పాపిగ్రీయ గూడా ఉత్తమ గ్రామంగానూ, బిజినేపల్లి బ్లాకులోని అముర్చేవ గ్రామంలోని గ్రామ సేవకుడు ఉత్తమ సేవకుడుగానూ, నిర్ణేతల సంఘం నిశ్చయించింది.

కైరోలో 'మదర్ ఇండియా' చిత్ర ప్రదర్శనం
అధ్యక్షుడు నాసర్ సందర్శనం

కైరో, డిసెంబర్ 5

సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ గమాల్ అబ్దెల్ నాసర్ భారతీయ చలన చిత్రం "మదర్ ఇండియా" ప్రత్యేక ప్రదర్శనాన్ని నిన్న రాత్రి భారత రాయబారి కార్యాలయం ఆహ్వానం పై చూచారు.

భారత రాయబారి శ్రీ ఆర్.కె. నెహ్రూ, ఆయన సతి, రాయబారి కార్యాలయంలోని ఇతర ఉద్యోగులు శ్రీ నాసర్‌కు స్వాగతం చెప్పారు. ఇట్టి ఫిల్ము ప్రదర్శనాన్ని శ్రీ నాసర్ చూడడం ఇదే మొదటిసారి. థియేటరు వద్ద వేలాది జనం ఆయన్ను చూచి హర్షధ్వనులు చేశారు.

ఇద్దరు ఉపాధ్యక్షులు, మంత్రి మండలి సభ్యులు, కైరోలోని అంతర్జాతీయ ప్రతినిధులు హాజరైనవారిలో ముఖ్యులు.

సైప్రియట్స్‌పై బ్రిటిష్ దళాల దౌర్జన్యం
కామన్స్ సభకు ఫామగుస్టా మేయర్ అభ్యర్థన

నికోసియా, డిసెంబరు 7

మిసెస్ కాథరిన్ కట్‌లిఫ్ అనే బ్రిటిష్ యువతి హత్య చేయబడిన తరువాత 250 మంది సైప్రియట్సు మీద బ్రిటిష్ సైనికులు దాడి చేసి వారిని గాయపరచిన విషయంపైన బహిరంగ విచారణ జరపాలని ఫామగుస్టా మేయర్ ఈ రోజున బ్రిటిష్ ప్రభుత్వాన్ని అర్థిస్తూ ఒక ప్రకటన చేశారు.

పై సంఘటన ఫామగుస్టాలో అక్టోబర్ 31వ తేదీన జరిగింది. దౌర్జన్యం పాలైన సైప్రియట్సుకు న్యాయం కలిగించ వలసిందిగా కోరుతూ కామన్సు సభ స్పీకర్ డబ్ల్యు. ఎస్. మారిసన్‌కు, కార్మిక ప్రతిపక్ష నాయ

రంపేలో ప్లాండు రంగస్వామి జాతర

సూర్యాపేట, డిసెంబర్ 7

డిసెంబరు 3,4 తేదీలలో కొండాపేట గ్రామంలో జరిగిన జాతర సందర్భాన ఒక పారిశ్రామిక ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసి దేవదర్శనం చేసుకోడానికిగాను వందలాది భక్తులు వచ్చారు. ఈ జాతర చరిత్రలో ఎన్నడూ ఇంత మంది భక్తులు రాలేదు. ఈ జిల్లా నుంచి మాత్రమే గాక ఇతర జిల్లాల నుండి గూడా వచ్చారు. రథోత్సవంలో నాల్గువేలకు పైగా జనం పాల్గొన్నారు. ఈ సందర్భాన వ్యవసాయ ప్రదర్శనం యేర్పాటు చేయబడింది. కార్యదర్శి సతీమణి శ్రీమతి ఎన్. కే. సేత్ ప్రదర్శనాన్ని ప్రారంభించారు.

మెదక్ జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. కే. సేత్ దేవాలయం చుట్టూ ఉత్సవానికి జరిగిన యేర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భాన పశు ప్రదర్శనము, పశు ప్రదర్శనమూ గూడా జరిగాయి. పటాన్‌చెరు జూనియర్ సమితి వారిచే బహుమతులు పంచబడినవి. వ్యవసాయ మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వర్తించబడినవి. రోడ్డు రవాణా శాఖ వారు యాత్రికులకు ప్రత్యేకంగా బస్సు యేర్పాట్లు చేశారు.

ఇండియా 1958 ప్రదర్శనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5

ఇండియా – 1958 జాతీయ ప్రదర్శనంలోని శాశ్వత, అర్ధశాశ్వత శాలలలో వీలైనన్నింటిని వుంచివేయాలనే ఆలోచన వుంది. ఢిల్లీలో శాశ్వతంగా ఇప్పుడు పరిశీలనలో వుంది అని కేంద్ర వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సలీమ్ చంద్ర నిన్నటిదినం రాజ్యసభలో శ్రీ యం. పి. భార్గవా ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ఇమాంపుర బస్తీ దళిత జాతి సంఘం

ఇమాంపుర బస్తీలో ఇటీవల దళిత జాతి సంఘం స్థాపించబడినది. శ్రీ ఎ. మైసయ్య అధ్యక్షుడుగాను, శ్రీ జి. బాలరాజు ఉపాధ్యక్షుడుగాను, ఎం. మంకయ్య కార్యదర్శిగాను, ఎమ్. నాగేశ్వర్ సహాయకార్యదర్శిగాను, ఎస్. మంకయ్య కోశాధికారిగాను ఎన్నికైనారు.

ఆటల పోటీలు

మహబూబ్‌నగర్ జిల్లా ఆటల పోటీలు ఈ నెల 19 వ తేదీనుంచి నాగర్ కర్నూలులో జరుపబడును.

మీ వ్యాపార కేంద్రాలను, మీ గృహాలను

సంరక్షించుకొనటానికి

చార్ మినార్

ఆస్‌బెస్టోస్ సిమెంట్ ప్రొడక్ట్సును ఉపయోగించండి

చూడటానికి ఇంపుగా ఉండటం, చౌక ధరలకు దొరకటం, ఎటువంటి ఇంటికైనా అనువుగా ఉండటం చార్ మినార్ ఆస్‌బెస్టోస్ ప్రొడక్ట్సు ప్రత్యేకతలు

మీ అవసరాలన్నింటికీ చార్ మినార్ షీట్స్, దక్కన్ ప్లాట్‌షీట్లు, పైపులు తదితర ఎక్సెసరీలకు కోరి లాభం పొందండి

మీకు సమీపంలో వున్న డీలరును కలుసుకోండి; లేదా సచిత్ర కరపత్రాలకై వ్రాసి తెప్పించుకోండి

హైదరాబాద్ ఆస్‌బెస్టోస్ సిమెంట్ ప్రొడక్ట్సు లిమిటెడ్

బోరబండ, హైదరాబాద్-16.

శుక్రవారం, డిశంబరు 12 న బ్రహ్మాండమైన విడుదల!

అమితాభ చిత్ర సమర్పించు భయానక చిత్రం

డిటెక్టివ్

ప్రదీప్‌కుమార్, మధుమతి, కె.ఎన్. సింగ్, కృష్ణకాంత్, ధూమల్, పద్మా ఖన్నా, జానీవాకర్

దర్శకత్వం: శక్తిసామంత సంగీతం: ముకుల్ రాయ్

రత్నా థియేటర్ రాయల్ మనోహర్

హైదరాబాద్ హైదరాబాద్ సికింద్రాబాద్

(Trupix) –శ్రీరామ్ పిక్చర్స్ రిలీజ్–



నూతనకల్లు హైస్కూలులో ఉపాధ్యాయుల కొరత

విద్యార్థుల కడగండ్లు

గోరంట, డిసెంబరు 6

సూర్యాపేట తాలూకాకు చెందిన నూతనకల్లు గ్రామంలోని హైస్కూలులో ఉపాధ్యాయులు లేని కొరతవల్ల విద్యార్థుల యొక్క బోధనా పద్ధతి క్రియా పద్ధతిగా సాగుటలేదని, ఇక్కడికి చేరిన సమాచారముల వల్ల ధృవపడు తున్నది.

ఈ తాలూకా మొత్తంలో 11 వ క్లాస్ (క్రొత్త) వరకు నడుప బడుటకు అంగీకరించిన హైస్కూలు ఇది ఒక్కటే అయి ఉన్నది. ఇది ప్రైవేటు పద్ధతిలో విద్యా కమిటీ వారు నడిపిస్తూయున్నారు. కొత్త 9వ తరగతి వరకు ప్రభుత్వం నడుపుటకు అంగీకరించబడింది. మిగతా 2 తరగతులు విద్యా కమిటీ వారు ప్రైవేటు గానే నడుపుచున్నారు.

ఈ స్థితిలో ఈ హైస్కూలుకు ఉపాధ్యాయుల కొరత ప్రైవేటు వర్గాల నుండి, ప్రభుత్వ వర్గాల నుండి ఏర్పడి విద్యా విధానం సక్రమంగా సాగుట లేదని, ఉపాధ్యాయులకై హైస్కూలు నుండి ఎన్ని విధాల వ్రాసుకున్నప్పటికీ ప్రభుత్వవర్గాలు ఏవిధమైన ఏర్పాట్లు గావించుటకు పూనుకోలేదని తెలుస్తున్నది.

ఇప్పటికి ట్రాన్స్‌ఫర్ గావించబడిన 2 స్థానాలు ప్రభుత్వం విధిగా పంపబడే 2 స్థానాలు, సెలవు పెట్టి పోయిన 1 స్థానం, ప్రైవేటుగా పూరించాలిసిన ఒక స్థానం. మొత్తం 6 స్థానాలు ఉపాధ్యాయులు లేని కొరతను కలుగ చేసినట్లుగా, ఉన్న టీచర్లు ఒక్కొక్కరు 6 పీరియడ్‌లు తీసుకోవడం జరుగుతోందని, ఇందువల్ల విద్యా విధానం క్రమబద్ధంగా నడుపబడుట లేదని తెలుస్తున్నది.

ఈ స్థితిలో విద్యార్థుల భవిష్యత్తుకు చాలా దెబ్బతగులుటయే కాక, సాధ్యమైనంత త్వరలో ఉపాధ్యాయుల కొరతను ప్రభుత్వం పూరించని పక్షంలో రానున్న పరీక్షలలో, విద్యార్థుల ఉత్తీర్ణతకు భంగం వాటిల్లుటకు ఇదొక కారణం కాగలదని, ఇక్కడి ప్రజాహిత వర్గాలు ఆందోళనను వ్యక్తపరచినట్లుగా తెలుస్తున్నది.

* * *

గోరంట మండల కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం

గోరంట మండలానికి చెందిన కాంగ్రెసు సర్వసభ్య సమావేశం ఈ నెల 8 వ వారంలో జరుపుటకు నిర్ణయించబడినట్లుగా మండల కాంగ్రెసు అధ్యక్షులు, శ్రీ ఏ. రాంనర్సయ్య తెలుపుకున్నారు.

ఈ సమావేశంలో, పదయాత్ర అనుభవాల తరువాత కార్యాచరణ కాంగ్రెసు సభ్యత్వ పరిశీలన, బంచరాయి, పోరంబోకుల గూర్చి, పునాసరంట నష్టాన్ని గూర్చి, పన్నుల మాఫీ మొదలగు విషయములు చర్చించబడగలవని, మండల కాంగ్రెసుకు పరిమితంగా, పై కాంగ్రెసుల ఆదేశానుసారం కార్యక్రమ నిర్ణయాన్ని గూర్చి కూడా కను నిర్ణయాలు గావించబడగలవని తెలుస్తున్నది. ఈ సందర్భంలో జిల్లా, తాలూకా కాంగ్రెసు ముఖ్యులుకూడా రాగలందులకు కోరనున్నట్లుగా తెలుస్తున్నది.

వాషింగ్టన్, డిసెంబరు 6

వర్కర్ల సమ్మె ఫలితంగా ప్రముఖ దిన పత్రిక వాషింగ్టన్ స్టార్ రెండు రోజుల నుంచి వెలువడటంలేదు.

దేవరకొండ గ్రామాలలో వెట్టిచాకిరి

ప్రభుత్వానికి శాసన సభ్యుడు శ్రీ దొడ్డా నరసయ్య విజ్ఞప్తి

రాష్ట్ర శాసన సభ్యుడు శ్రీ దొడ్డా నరసయ్యగారు ఇలా వ్రాస్తున్నారు:

డిసెంబరు 5 వ తేదీన నేను నాతోడి శాసన సభ్యుడు బి.ధర్మభిక్షంగారు కలసి దేవరకొండ తాలూకా ఇంజమూరు గ్రామంలో పని వుండి హైదరాబాదు నుండి నాగార్జున సాగరుకు 1-30 గంటలకు బయలుదేరు బసులో బయలుదేరాము. ఇబ్రాహింపట్నం దాటిన తర్వాత 22 సంవత్సరాల యువకుడు సంతకు తోలు సంచి (టపాసంచి) తగిలించుకొని మేమున్న బస్సు ఎక్కాడు. నైజాం పరిపాలన రోజుల్లో వెట్టి చాకిరి చేసే హరిజనులు ఉపయోగించే సంచులను పోలిన యీ సంచి చూడగానే ఈ వ్యక్తి వెట్టి టపా మోసే హరిజనుడై వుంటాడని ఊహించ గాలిగాము. నా అనుమానము తీర్చుకొనుటకు ఆ వ్యక్తిని ఏవూరు, ఎవరు మీరు, ఏమి పనిమీద పోయావు? మొదలగు ప్రశ్నలు వేసి తెలుసుకున్నాను. అతను చెప్పిన వివరాలు ఇవి:

అతనిది ఇబ్రాహింపట్నం తాలూకాకు చెందిన నానికే నగరం అను గ్రామమట. అతని పేరు నళ్ళాల్ల పున్నయ్య, కులం మాదిగ. ఇబ్రాహింపట్నం పోలీసు స్టేషనుకు వారి గ్రామం పోలీసు పటేలు ముత్యాల వెంకటరెడ్డి గారు "రోజునాంచ" అనబడే టపా పంపాడు. దానిని అప్పగించి వస్తున్నాడు. తనలాగే ఆ గ్రామంలో వున్న హరిజన పెద్దవాళ్లు గల మరొక 8గ్గురు, మొత్తం 9గురు ప్రతి రోజు పటేలు, పట్వారీల ఇండ్ల ముందు కావలి కాయడం, వారు చెప్పిన సర్వ పనులు నిర్వహించుతూ వుంటారని చెప్పాడు. యీ పని చేసినందుకు సర్కారు వారు ఇచ్చిన ఇనాము చేసుకుంటున్నామని అమాయకంగా చెప్పాడు బస్సు ఎక్కిన చార్జి నీకు ఎక్కడిదని అడిగితే ఇంకా కొన్ని వివరాలు చెప్పాడు. తెల్లవారు జామున ఇంటి నుండి తన వంతు టపా తీసుకపోయేందుకు కాలు నడకన బయలుదేరాడు. అదే రోజు తన యాదారం ఆధారపడే రైతు కళ్లం నూర్పుతున్నాడట. అయినా ఆ టపా వంతు తప్పదు. అందుకని రైతు బావి దగ్గరకు మరొక మాదిగతనికి మానెడు గింజలు కూలి ఇచ్చి పంపి తను టపా వంతుకు వచ్చాడట. చీకటితో సద్ది అన్నం కట్టుకొని బయలుదేరాడు. టపా ఇచ్చి ఆదరాబాదరా దారి పట్టాడు. అయినా పొద్దు పోతూవుంది. రైతుకళ్ళం అయిపోతే నోట్లో మన్ను పడుతుంది. అందుకని నాలుగు అణాలు ఇచ్చి బస్సు ఎక్కాడు. యాదారం దగ్గర దిగాడు. అక్కడ నుంచి తన గ్రామం నడిచి పోవాలట.

ఇదంతా విన్న తర్వాత ఎట్టి చాకిరీ చేయవలసిన అవసరంలేదని, ఇనాములు వెట్టి వేసినందుకు ఇవ్వబడలేదని, వెట్టి చేయించుకోవడం ఖానూనుకు వ్యతిరేకం అని, ఇక నుండి మీరంతా వెట్టి చేయము అని మీకు పని చేప్పే వారి జవాబు చెప్పండని వివరించాను. నేను ఇవి చెప్పుతూ వుంటే ఒక వైపున ఉత్సాహం, రెండవ వైపున భయం కనబడుతూ వచ్చి పోతున్నాడు. మళ్ళీ నేను ధైర్యం చెప్పుటకు మంచలించాను. భయపడుతూనే మాటరాక నివ్వెరపోయి చూస్తూ తను దిగిపోవలసిన స్టేజి దగ్గర కొచ్చిందని తెలుసుకొని మా పెట్టె తస్సిస్తే మీకడుపున పుడుతాం, అని దండం పెట్టాడు. మీరు చేయము అనాలయ్యా అనగానే అమ్మబాబో అని మీదయవుంటే మానిపించండి, అని దిగిపోయాడు.

ఈనాటికి కూడా గ్రామాలలో పటేలు, పట్వారీలు, దేశముఖులు హరిజనులతో రాత్రింబగళ్లు వెట్టిచాకిరీ తీసుకోవడం దేవరకొండ తాలూకా చింతపల్లి ఫిర్కాలో కూడా సాగించుతున్నారని మాకు తెల్సింది. వెట్టి సాధారణ విషయంగానే సాగుతున్నా యీ పరిస్థితిని ప్రభుత్వం వారు వెంటనే సవరించి చట్ట వ్యతిరేకమైన వెట్టి చాకిరి సాగించుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వెట్టి తీసుకోబడుతున్న హరిజనులలో నున్న భయభ్రాంతులు తొలగించాలని ముఖ్యంగా బస్సు ప్రయాణములో కలిసిన పున్నయ్య మీద పలాంటి పన్నాగం జరుగకుండా చూడాలని ప్రత్యేకంగా కోరుతున్నాను.

అఖిల భారత చేతిపనుల వారం

భారత ప్రభుత్వంవారి కోర్కెననుసరించి నాల్గవ అఖిల భారత చేతిపనుల వారం ఆంధ్ర ప్రదేశ్ అంతటా డిసెంబర్ 13 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకూ జరుపబడనున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ఉత్సవాలను డిసెంబరు 13 వ తేదీన ముకర్రంజాహీ రోడ్డులో అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన మైదానంలో ప్రారంభిస్తారని తెలుస్తున్నది. అఖిల పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఏ. భగవంతరావుగారు డిసెంబరు 13 వ తేదీ పగలు 2-30 గంటలకు పరిశ్రమల శాలలలో శిల్పుల మహాసభను ప్రారంభిస్తారు.

కుష్టువ్యాధి చికిత్సకు కొత్త బ్రిటిష్ మందు

లండన్, నవంబర్ 30

కుష్టువ్యాధి చికిత్సాకాలాన్ని చాలా వరకు తగ్గించే ఒక కొత్త బ్రిటిష్ మందుకు సంబంధించిన వివరాలు టోక్యోలో 7వ అంతర్జాతీయ కుష్టువ్యాధి మహాసభయందు ప్రకటించ బడినాయి. తూర్పు నైజీరియాలో "డి ఫా కొలి" వద్దగల నైజీరియా కుష్టు పరిశోధన కేంద్రం డైరెక్టరయిన డా॥ ఎఫ్. టి. డేవీ, టోక్యో సభలో ఈ వివరాలను తెలియ జేశారు. ఈ కొత్త మందుతో డాక్టర్ డేవీ గత ఏప్రిల్ నుంచీ చికిత్సా ప్రయోగాలు జరుపుతున్నారు. ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ అనే బ్రిటిష్ సంస్థ తయారు చేస్తున్న ఈ మందు పేరు "ఎటిసుక్". దీనిలో ఉన్న ఒక గొప్ప లక్షణమేమిటంటే, చర్మం మీద రుద్దినప్పుడు ఇది బాగా పనిచేస్తుంది. వాస్తవానికి, చర్మంలోకి రుద్దిన తర్వాత శరీరమంతటా పనిచేయగల రోగ క్రిమి సంహారక మందు ఇది ఒక్కటేనని దీని నిర్మాతలంటున్నారు. ఈ మందు విలువను గురించి నిర్ధారణయైన ప్రకటన చేయటానికి వీలైనంత దీర్ఘకాలం దీనిని ఉపయోగించటం జరగలేదు. అయినప్పటికీ దీని ఉపయోగంవల్ల ఇప్పటివరకు వచ్చిన ఫలితాలు ఉత్సాహాన్ని కలిగిస్తున్నాయనీ, చికిత్సా కాలాన్ని ఇది చాలావరకు తగ్గిస్తుందనీ, ఆ సంస్థ చెబుతున్నది.

ఆధునిక చికిత్సవల్ల, కుష్టువ్యాధి పీడితుల సంఖ్య బాగా తగ్గింది. అయినప్పటికీ ప్రపంచమంతటా ఇప్పుడు సుమారు 50 లక్షలమంది కుష్టు రోగులున్నారని అంచనా.

ఇండియాకు బ్రిటన్ నుంచి అధిక ఎగుమతులు

లండన్, నవంబర్ 29

ఈసంవత్సరం అక్టోబరు నెలలో బ్రిటన్ ఎగుమతులందు, దిగుమతులందు కూడా ఆ కిందటి నెలకంటే మంచి పెరుగుదల వచ్చిందని బ్రిటన్ వాణిజ్యశాఖ పూర్తి వివరాలతో సహా ఇటీవల ప్రకటించింది. ప్రత్యేకంగా బ్రిటన్ నుంచి ఇండియాకు వెళ్ళినఎగుమతులందు 29 శాతము పెరుగుదల వచ్చింది. అక్టోబరు మాసంలో బ్రిటన్ మొత్తం ఎగుమతుల విలువ 26,68,00,000పౌన్లుఅంటేఇది ఆ కిందటి నెల కంటే 2,60,00,000 పౌన్లు ఎక్కువ. తిరుగు ఎగుమతుల విలువ 122 వేల పౌన్లు. మొత్తం దిగుమతుల విలువ 32,86,00,000పౌన్లుఅంటేఇది ఆ కిందటి నెల కంటే 1,70,00,000 పౌన్లుఎక్కువ. అక్టోబరులో తిరుగు ఎగుమతులు కూడా ఆ కిందటి నెల కంటే పెరిగినాయి. ఈ వ్యాపార లావాదేవీల ఫలితంగా దృశ్య వ్యాపార లోటు నందు 1,10,00,000 పౌన్లు తగ్గుదల వచ్చి, అది మొత్తం 490 వేల పౌన్లు ఉన్నది. ప్రాంతాలవారీగా బ్రిటన్ ఎగుమతులు ఈ కింది విధంగా ఉన్నాయి: స్టెర్లింగు ప్రాంతానికి వెళ్ళిన ఎగుమతులు ఈ సంవత్సరం మొదట తొమ్మిది మాసాల కంటే అక్టోబరులో అధికంగా నున్నాయి. డాలర్ ప్రాంతానికి వెళ్ళిన ఎగుమతులందు 9 శాతము పెరుగుదల వచ్చింది.

సూర్యాపేటలో ప్రథమ ముదిరాజ్ మహాసభ

సూర్యాపేట, డిసెంబర్ 7

నవంబర్ 31వ తేదీన సూర్యాపేటలో ప్రథమముగా ముదిరాజ్ మరియు పెనుకబడిన జాతుల మహాసభ జరిగినది. ఐదు వేల మంది ప్రజలు హాజరైనారు. మహాసభకు హైదరాబాదీ మేయరు శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్, శ్రీ వెంకటస్వామి ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ సంఘ అధ్యక్షులు, శ్రీ ఆర్. కేశవులుగార్లు విచ్చేసి సాయంత్రం 4 గంటలకు బ్రహ్మాండమైన ఊరేగింపుతో, నాయకులకు స్వాగతము యివ్వబడెను. ఊరేగింపులో పల్లె గ్రామాల నుండి ప్రజలు కట్టుకొని వచ్చి చేరిరి. తాలూకా మొత్తంనుండి, ముదిరాజ్ ప్రజలు తండోపతండాలుగా వచ్చారు.

ఆఫీసు ప్రారంభోత్సవము శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్‌గారిచే జరపబడినది. తరువాత రాత్రి 8 గంటలకు గాంధీ పార్కులో బ్రహ్మాండమయిన మహాసభ జరిగింది. శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ గారు మహాసభకు అధ్యక్షత వహించారు. పూలమాలలతో నాయకులను అలంకరించారు. తరువాత వినతి పత్రములు సమర్పించ బడినవి. తరువాత బి. వెంకటస్వామిగారు మాట్లాడుతూ, వెనుకబడిన జాతుల చరిత్రను వివరించి, నేడు వారి స్థితిగతులను బాగుచేసుకొనుటకు సంఘశక్తిని కూర్చుకోవలెనని చెప్పారు.

తరువాత శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్‌గారు మాట్లాడుతూ వెనుకబడిన జాతుల అభివృద్ధికి నేడు ఎన్నో సవతంత్రాలున్నవనీ, వాటిని ఉపయోగించుకొని తమ జీవితాలను సరిదిద్దుకోవాలనీ ఉద్బోధించారు.

ఆ తరువాత కేశవులుగారు మాట్లాడుతూ వరయోజన, పాఠశాలల ప్రాధాన్యతను తెలుపుతూ, తన జీవిత అనుభవాలను వివరించారు. విద్యాభివృద్ధి అన్నిటికీ జాతి సమగ్రాభివృద్ధికి ప్రధానముగా తోడ్పడుతుందని వివరించారు. ఆఖరున శ్రీ [illegible] వారిచే రుద్రమదేవి [illegible] జరిగినది.

మచ్చగుమిడి [illegible] స్థాపించటాన్ని గురించి, [illegible] హరిజనులు ముదిరాజ్ సంఘ [illegible] అప్పజెప్పటాన్నిగురించి, ఏర్పాట్లు చేయుచున్న అనాథాశ్రమాలను గురించి సభలో తీర్మానాలు చేయబడినవి.

నేడే చూడండి! నేడే చూడండి!!

బుధవారం, డిసెంబర్ 11, 1958

హైదరాబాద్

ఎ

405.4 మీ (7410 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 హైదరాబాద్ బి వలె 7-45 సంగీత శిక్షణ 8-00 హైదరాబాద్ బి వలె 8-15 హిందీలోవార్తలు 8-30 హిందూస్థానీ సంగీత పాఠం 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 సుగమ సంగీత్ 1-00 హైదరాబాద్ బి వలె 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 పాఠశాలలకు (ఉర్దూ) 2-50 కానూన్ వాద్యము: నిలయ విద్యాంసుడు 3-00 హైదరాబాద్ బి వలె 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైదరాబాద్ బి వలె 6-15 సాంస్కృతిక కార్యక్రమము (ఉర్దూ) 7-00 హైదరాబాద్ బి వలె 7-15 ఆదాన్ ప్రదాన్, శ్రీపాదరాయ ప్రసంగము (హిందీ) భజన్ 7-30 హైదరాబాద్ బి వలె 7-45 ఖేల్ కే మైదాన్ మే: సమీక్ష (ఉర్దూ) వెంకటాచలం 7-55 విరామ సంగీతము 8-00 హైదరాబాద్ బి వలె 8-30 జాతీయ కార్యక్రమము 8-50 ఆజ్ కా మానవ్ బోర్ ప్రజాతంత్ర: ప్రసంగము (హిందీ) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 హైదరాబాద్లు బి వలె 10-00 బొంబాయి నుండి రేలే 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగున వార్తలు 7-15 కమలా రాఘవన్ 7-45 హైదరాబాద్ ఎ వలె 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసారసమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 రంగవల్లి (స్త్రీల కార్యక్రమము) కొత్త వెలుగులు: ధూపకము 1-30 లయ విన్యాసం: నిలయ విద్యాంసులు 1-50 తెలుగున వార్తలు 2-00 హైదరాబాద్ ఎ వలె 2-10 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి 2-20 ఓలేటి వెంకటేశ్వర్లు 2-50 హైదరాబాద్ ఎ వలె 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 విరామ సంగీతం 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; విజ్ఞాన శాస్త్రము, మానవసేవ: అంధులకు విన్యగరుపుట (ప్రసంగము) 4-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము; ప్రజా స్వామికములో పౌర బాధ్యతలు (ప్రసంగము) ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము; మానవుల పాక్షికదినము (ప్రసంగము) 7-30 చర్చవేదిక వర్ణాంతర వివాహాలు సామరస్య సాధనాలా? (చర్చ) 7-45 హైదరాబాద్ ఎ వలె 8-00 పద్మావతీ చరణ చారణ చక్రవర్తి (పద్య నాటిక) రచన: శివశంకర స్వామి 8-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 లలిత్ సంగీత్ 9-30 కమలా రాఘవన్ 10-00 హైదరాబాద్ ఎ వలె 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 కమలా రాఘవన్ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 చర్చవేదిక 7-40 ఫిల్మ్ సంగీతం 8-00 పద్మావతీ చరణ చారణ చక్రవర్తి (పద్యనాటిక) 8-30 జాతీయ కార్యక్రమము 8-50 అతిథి కార్యక్రమం: సరోజిని 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఎ. బి. ఆర్. వాద్యబృందము 9-30 మృదుబృందాయ విలాస సాటిలేనిగీతాలు 10-00 మండ బలరామశర్మ: వేణువు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

శుక్రవారం డిశంబరు 12 వ తేదీన ప్రారంభం

జెమినీ వారి

బాలనాగమ్మ (తెలుగు)

కాంచనమాల, పుష్పవల్లి, సుబ్బారావు, జి. గోపీసంపతరావులు, రమణారెడ్డి

మినర్వా సికిందరాబాద్

(Cima)

నేడే చూడండి! నేడే చూడండి!!

అనుపమ వారి

అత్తా ఒకింటి కోడలే

నటీనటులు: జగ్గయ్య, రమణమూర్తి, రమణారెడ్డి, పెరుమాళ్లు, చదలవాడ, సూర్యకాంతం, గిరిజ, ప్రమీల.

రాహత్ మహల్ ముషీరాబాద్

(Cima) — పూర్ణా రిలీజ్ —

To NIGHT—AT

PLAZA—Secunderabad

"RODAN"

రోడాన్

ప్లాజా సికిందరాబాద్

(రెండురోజులుమాత్రమే)

(CIMA)

డిసెంబరు 18 న విడుదల!

లక్షలాదిగా డబ్బును వెచ్చించి నిర్మించిన బ్రహ్మాండమైన చిత్రం...

సెసిల్ –బి. డి–మిల్లీ సమర్పించు

"THE TEN COMMANDMENTS"

ది టెన్ కమాండ్‌మెంట్స్

(సెన్సేషనల్) (విస్టావిజన్)

PLAZA—Secunderabad.

ప్లా జా-సికిందరాబాద్

(Cima)

నేడే చూడండి! నేడే చూడండి!!

హోమివాడియా సమర్పించు గేవాకలర్ చిత్రం

జింబో (హిందీ)

చిత్ర, అజాద్ (రంబోగా), కృష్ణకుమారి, అదలసన్ దేవ్, బి. ఎమ్. వ్యాస్, పెడ్రో (వానరం)

నిర్మాత, దర్శకుడు సంగీతం పాటలు స్పెషల్ ఎఫెక్ట్స్

హోమివాడియా చిత్రగుప్త సుబిరూహా బాబూభాయ్ మిస్త్రీ

ప్రభాత్ హైదరాబాద్ అలంకార్ సికిందరాబాద్

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 నేడు 2 ఆటలు: 6-15, 9-30

అడ్వాన్సు బుకింగ్ రెండు థియేటర్లలో ప్రతిరోజు పగలు 10 గంటల నుంచి 1-00గంటవరకుగలదు ఫ్రీ పాసులు ఎంతమాత్రం చెల్లనేరవు-

మొదటి రెండు వారాలు స్త్రీలకు ప్రత్యేక స్థలంలేదు

హైదరాబాద్ రాష్ట్రానికి హిందీ, తెలుగు వెర్షన్లకు హక్కుదార్లు:

(Cima) చిత్ర డిస్ట్రిబ్యూటర్స్, సికిందరాబాద్, విజయవాడ

4వ దిగ్విజయ సంయుక్త వారం!

జంట నగరాలలో ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న సాంఘిక చిత్రం

దుర్గా ఫిలింస్ వారి

పతిభక్తి

సావిత్రి, శివాజీ గణేశన్, జెమినీ గణేశన్, చంద్రబాబు, నాగయ్య

దీపక్ మహల్ రాజేశ్వర్

హైదరాబాద్ సికిందరాబాద్

ఆటలసమయాలు: 6-45, 9-30 ఆటలసమయాలు: 6-15, 9-30

రాజరాజేశ్వరి రమేష్ ప్రభాత్ రాధాకృష్ణ

వరంగల్ నిజామాబాద్ ఖమ్మం మహబూబ్‌నగర్

(Trupix) — నవయుగ రిలీజ్ —

సెంట్రల్ రైల్వే

రైల్వే డాక్యుమెంట్ల అదృశ్యము

ఈ దిగువ తెలిపిన డాక్యుమెంట్లు, వాటి కైదురుగా వ్రాసిన స్టేషన్ల వద్ద పోయినట్లుగా నీ, కనబడకుండా ఉన్నట్లుగానీ భావించ బడుతున్నవి. అందువలన ప్రజలు వాటిని దుర్వినియోగము చేయరాదని హెచ్చరిక చేయడమైనది:

(1) కథాయి: ఫ్రమ్‌లోకల్ "టుపే" పార్సిల్ పేబిల్ బుక్ నెం. 6703, అన్ని పుటల మీద నెంబర్లు 99 మరియు 100. (2) ఝాన్సీ: ఫ్రమ్‌లోకల్ "టుపే" పార్సిల్ పే బిల్ బుక్ నెం. 9015, అన్ని పుటలమీది నెంబర్లు 97 నుంచి 100 వరకు. ఫ్రమ్ బుక్ నెం. 9014, ఓనర్–రశీదు పుటల మీది నెంబర్లు 99, అన్ని పుటల మీది నెంబరు 100: ఫ్రమ్ రైల్వే రశీదు పుస్తకం నెం 1066: 2,3 పుటలమీది నెంబరు 100, ఫ్రమ్‌బుక్ నెం 1023, 3వ పుట మీది నెంబరు 100: ఫ్రమ్ బుక్ నెం: 8231, 4వ పుటమీది నెంబరు 6. 2వ పుటమీది నెం 7, 1వ పుట మీది నెంబర్లు 13,14 (3) ఫిల్లీ: ఫ్రమ్‌రైల్వే రశీదు బుక్ నెం: 6734 అన్ని పుటల మీది నెంబర్లు 1,2. ఫ్రమ్‌బుక్ నెం: 8726, 1,2 పుటల మీది నెంబరు 100. (4) వాడీ–బాదర్: ఫ్రమ్ మనీ రశీదుబుక్ నెం. 1490/1నుంచి100, మనీ రశీదు యొక్క డూప్లికేటు భాగం 1420/93: ఫ్రమ్‌రైల్వే రశీదు పుస్తకం నెంబర్లు 00801నుంచి00900 వరకు, ఆర్.ఆర్. రశీదు భాగము మీది నెంబరు: 00875: ఫ్రమ్ బుక్ నెంబర్లు 415001నుంచి415100, ఆర్. ఆర్. రశీదు భాగము మీద నెంబరు 415001: ఫ్రమ్ బుక్ నెం: జి. సి. 8741/1నుంచి8741/50 వరకు. అన్ని పుటల మీది నెంబరు: 8741/20. (5) బొంబాయి-వి.టి. ఫ్రమ్ ఫ్రీసర్వీస్ వే బిల్ బుక్ నెంబరు 6/20, గార్డు పుట మీది నెంబరు 100; ఫ్రమ్ వెడ్డింగ్ సెట్ టికెట్ పుస్తకం నెం. 25, కాండక్టర్ గార్డ్/టి.టి.ఇ. పూట మీది నెంబరు 100. (6) మథేరాన్-ఫ్రమ్ ఫ్రీసర్వీస్ వే బిల్ బుక్ నెం. 5900, రెండు పుటలమీద నెంబరు.1. (7) రిచే రోడ్: ఫ్రమ్ మెడికల్ ఆథారిటీ బుక్ నెం. 8711, పుటల మీది నెంబరు 50. (8) బించ్‌రోడ్: ఫ్రమ్ మనీ రశీదు పుస్తకం నెం: 7248, అన్ని పుటల మీది నెంబర్లు 91నుంచి100వరకు. (9) దెహూరోడ్ ఫ్రమ్ లోకల్ పెయిడ్ పార్సిల్ పే బిల్ బుక్ నెం. 9073, రికార్డు పుటమీది నెంబరు, 97, గార్డు రశీదు పుటల మీది నెం. 96, ఫ్రమ్ బుక్, నెంబరు: 9076, గార్డు రశీదు పుటల మీది నెంబరు 86. రికార్డు పుట మీది నెంబరు 87. ఫ్రమ్ బుక్ నెం.9074, గార్డు రశీదు పుటల మీది నెంబరు 8, గార్డు రశీదు పుటల మీది నెంబరు 7; ఫ్రమ్ బుక్ నెం. 9075, గార్డు రశీదు పుటల మీది నెంబరు 6, రికార్డు పుట మీది నెంబరు 7. (10) పూల్ గాడ్స్: లోకల్ "టుపే" పార్సిల్ పే బిల్ బుక్ నెంబర్లు 2393నుంచి 2395. పూర్తి పుస్తకం (11) జార్ఖాగ్: మనీ రశీదు పుస్తకం నెం. 1576, పూర్తి పుస్తకం. (12) దమోహ్: ఫ్రమ్ లోకల్ లగేజీటికెట్ పుస్తకం నెం: 6360, అన్ని పుటల మీది నెంబర్లు 12,33 (13) ఇగత్ పూరి: ఫ్రమ్ మనీ రశీదు పుస్తకం నెం. 8218, అన్ని పుటల మీది నెంబర్లు 99, 100.

ఆధునిక ప్రపంచ చరిత్రలో భారతదేశానికి ప్రముఖ స్థానం

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ గౌరవార్థం జరిగిన విందులో మలయా ప్రధాని టంకు అబ్దుల్ రెహమాన్ ప్రశంస

కౌలాలంపూర్, డిసెంబర్ 7

కొన్ని రాజ్యాలు ప్రజాస్వామ్య విధానాలకు భిన్నంగా ప్రవర్తించటం, మలయాకు ఆందోళనను కలిగిస్తున్నట్టు మలయా ప్రధాని టంకు అబ్దుల్ రెహమాన్ నేడిచట వెల్లడి చేశాడు.

మలయా సందర్శించిన రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ గౌరవార్థం ప్రభుత్వం విందు నేర్పాటుచేసింది. ఆ సందర్భంలో మలయా ప్రధాని పై విధంగా అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"ప్రజాస్వామ్య విధానానికిభిన్నంగా ఆ రాజ్యాలు ప్రస్తుతం ప్రవర్తించటం ఒక తాత్కాలిక చర్యగానే మేము భావిస్తున్నాము. అదీ కాక, అది జాతి భద్రతకు, దేశ స్వాతంత్ర్య రక్షణకు తీసుకోబడిన చర్య అని, ప్రస్తుతం వారు చేస్తున్న కృషి అంతా ఆ దేశ ప్రజలయొక్క, ఇరుగు పొరుగు దేశాల యొక్క క్షేమానికే ఉద్దేశింపబడినదని కూడా మేము విశ్వసిస్తున్నాము.

"ఏదేమైనా మేము మాత్రం ప్రజాస్వామిక సూత్రాలనే అనుసరించ దలిచాము. భారతదేశం మాదిరిగానే వ్యవహరించ దలిచాము.

"ఆసియాలో నూత్న రాజ్యాలు ఉద్భవించటానికి భారతదేశమే దారి తీసింది. స్వాతంత్ర్య సముపార్జనకు భారతదేశం సలిపిన పోరాటం ఆసియాలోని స్త్రీ పురుషులందరిలోను ఒక విధమైన ఆశాజ్యోతిని వెలిగించింది. ఆధునిక ప్రపంచ చరిత్ర వ్రాయబడే టప్పుడు, రాజకీయ రంగంలో భారత దేశం వహించిన పాత్రకు ప్రముఖ స్థానం లభించి తీరుతుంది. ప్రస్తుత ప్రపంచంలో రాజకీయరంగంలో భారత దేశానికిఉన్న ఉన్నతస్థానం మరే దేశానికీలేదు. భారత దేశానికి ఉన్న పరపతి కూడా అటువంటిదే. భారత దేశం సాధించేవిజయం పైననే ఆసియా దేశాల విజయం ఎంతగానో ఆధారపడి ఉంటుందనటం అతిశయోక్తి కాదు.

"భారత దేశంలోని ప్రజాస్వామ్య దర్శం రాజకీయ పక్షాలను అన్నింటినీ సహించేదిగా ఉంది. చివరకు కమ్యూనిస్టులను, వారనుసరించే విధానాలను కూడా అది చాలావరకు సహిస్తుతాభావంతోనే గమనిస్తూ ఉంది.

"కాని, మలయాలో మేము ఆవిధమైన తటస్థ భావాన్ని వహించఉండటం సంభవం కాదు. కమ్యూనిస్టులు ఏ మాత్రం అవకాశం లభించినా ప్రజాస్వామ్యాన్ని, దాని ఆశయాన్ని ధ్వంసం చేస్తారని మా అనుభవం మాకు తెలియచెప్పింది.

"ఇటీవల అనేక దేశాలలో జరిగిన సంఘటనల మూలంగా కొత్తగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న ఆసియా దేశాలకు ప్రజాస్వామ్యం అనుకూలమైనదేనా అన్న ప్రశ్న ఉదయిస్తూ వచ్చింది. దానికి మా సమాధానం అనుకూలమైనదే అని. అందుకనే ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయటం మన ధర్మం."

అనంతరం 'మలయా ప్రధాని మలయాలోని భారతీయులను గురించి ప్రశంసిస్తూ మాట్లాడారు. అంచేటి రబ్బర్ పరిశ్రమలోను, అత్యవసర శాఖలన్నింటిలోను, సైనిక దళాలలోను వహిస్తున్న ప్రముఖ పాత్రను అభినందించారు. వారు ఇండియా, మలయాల సంబంధ బాంధవ్యాలను దృఢ పరచగలరన్న విశ్వాసాన్ని వెలిబుచ్చారు.

సిద్దులూరు హిందీ, సంస్కృత ప్రేమీ మండలి

సిద్దులూరు, డిసెంబర్ 7

సిద్దులూరు ప్రభుత్వ బేసిక్ పాఠశాలలో ఈ నెల 1వ తేదీన హిందీ, సంస్కృత ప్రేమీ మండలి సభ జరిగి ఈ క్రింది వారు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నికైనారు: అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణస్వామి, ఉపాధ్యక్షుడు శ్రీ యం. చంద్రప్ప, కార్యదర్శి శ్రీ డి. యస్. గిరి, కోశాధిపతి శ్రీ జి. సంగమేశ్వర్.

"రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్" ప్రధాని నెహ్రూ

మొదలైన ప్రముఖుల ఉన్నతాశయాలు, విచక్షణా జ్ఞానం, ధైర్య స్థయిర్యాలు ప్రజాస్వామికాన్ని సంపూర్ణంగా పరిరక్షించగలవనే మేము విశ్వసిస్తున్నాము.

"భారత దేశంలోని ప్రజాస్వామ్య దర్శం రాజకీయ పక్షాలను అన్నింటినీ సహించేదిగా ఉంది. చివరకు కమ్యూనిస్టులను, వారనుసరించే విధానాలను కూడా అది చాలావరకు సహిస్తుతాభావంతోనే గమనిస్తూ ఉంది.

"కాని, మలయాలో మేము ఆవిధమైన తటస్థ భావాన్ని వహించఉండటం సంభవం కాదు. కమ్యూనిస్టులు ఏ మాత్రం అవకాశం లభించినా ప్రజాస్వామ్యాన్ని, దాని ఆశయాన్ని ధ్వంసం చేస్తారని మా అనుభవం మాకు తెలియచెప్పింది.

"ఇటీవల అనేక దేశాలలో జరిగిన సంఘటనల మూలంగా కొత్తగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న ఆసియా దేశాలకు ప్రజాస్వామ్యం అనుకూలమైనదేనా అన్న ప్రశ్న ఉదయిస్తూ వచ్చింది. దానికి మా సమాధానం అనుకూలమైనదే అని. అందుకనే ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయటం మన ధర్మం."

అనంతరం 'మలయా ప్రధాని మలయాలోని భారతీయులను గురించి ప్రశంసిస్తూ మాట్లాడారు. అంచేటి రబ్బర్ పరిశ్రమలోను, అత్యవసర శాఖలన్నింటిలోను, సైనిక దళాలలోను వహిస్తున్న ప్రముఖ పాత్రను అభినందించారు. వారు ఇండియా, మలయాల సంబంధ బాంధవ్యాలను దృఢ పరచగలరన్న విశ్వాసాన్ని వెలిబుచ్చారు.

ఏ దేశంలో ఉన్నా ఆ దేశం సత్పౌరులుగా ఉండండి

ఖండాంతర భారతీయులకు రాష్ట్రపతి సలహా

కౌలాలంపూర్, డిసెంబరు 7

అన్య దేశాలలో స్థిరపడిన భారతీయులు తాము ఆ దేశాల పౌరులనే భావించి తమ పౌర బాధ్యతల నన్నిటినీ శ్రద్ధా శ్రద్ధలతో నిర్వర్తించాలని భారత రిపబ్లిక్ అధ్యక్షులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేడు ఇక్కడ ఉద్బోధించారు

ఇతర దేశాలలోని భారతీయులు తమ భౌతిక, నైతిక, ఆధ్యాత్మిక సంపత్తి నంతటినీ ఆ దేశాల పురోభివృద్ధికి వినియోగించాలని భారత రాష్ట్రపతి కోరారు.

మలయాప్రభుత్వం డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ గౌరవార్థం చేసిన విందులో మలయా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్ ప్రసంగానికి సమాధానమిస్తూ భారత రాష్ట్రపతి ఖండాంతర భారతీయులకు ఈ సలహా ఇచ్చారు.

మలయాలోనిభారతీయులు మలయా దేశాన్ని తీర్చి దిద్దడంలో తీవ్రంగా కృషిచేస్తున్నందుకు తానుగర్విస్తున్నానని టంకు అబ్దుల్ రహమాన్ తన ఉపన్యాసంలో అన్నారు. "వారు మలయన్లుగా ఉన్నందుకు నేను గర్విస్తున్నాను. మలయాపౌరులుగా ఉండి, మలయాకు భక్తి శ్రద్ధలతో సేవచేస్తున్న ఈ భారత జాతి ప్రజల మూలకంగా ఉభయ దేశాల సఖ్య సంబంధాలు శాశ్వతమైనవిగా ఉండగలవు" అని మలయా ప్రధాని అన్నారు.

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌గారు తమ ఉపన్యాసంలో ఈ వాక్యాల విషయమై ప్రస్తావించి ఇలా అన్నారు: "ఈ దేశంలోని భారతీయుల ప్రవర్తన మీకు సంతృప్తి కలిగిస్తున్నదనీ, వారు సత్పౌరులుగా వ్యవహరిస్తున్నారనీ సంగతులన్నీ తెలిసిన మీరు ప్రామాణికంగా మాట్లాడగలిగిన మీరు చెప్పడం నాకెంతైనా సంతోషం కలిగిస్తున్నది. వారు ఇకమీదట గూడా ఇలాగే వ్యవహరిస్తారనీ, ఇంతకంటె గూడా బాగా వ్యవహరిస్తారనీ నేను ఆశిస్తున్నాను. నేను ఇప్పుడు చెబుతున్న మాటలు ఖండాంతరాలలో ఉన్న ప్రతి భారతీయుని చెవికెక్కుతవని విశ్వసిస్తున్నాను" అని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు.

(మలయాలోని 65 లక్షల ప్రజలలో 7 లక్షల మంది భారతీయులు.)

ప్రధానినెహ్రూ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ఆయన అన్నారు.

వలస ప్రాంతాలకు స్వాతంత్ర్యం ఇవ్వటంలో కొన్ని రాజ్యాలు మొండివైఖరిని అవలంభిస్తున్నందుకు ప్రధాని విచారాన్ని ప్రకటించారు. ఈ వైఖరి వల్ల ఘర్షణ మరింత ఉధృతమవుతుందని అన్నారు. వలసప్రాంతాల ప్రజలు విదేశపరిపాలనను అంగీకరించి తృప్తిగా ఉంటాయనుకోవటం పొరపాటని, స్వాతంత్ర్య సముపార్జనకు వారు పోరాటం సాగించటం తథ్యమని, తుదకు ఈ సమస్యకు ఏవైక పరిష్కారం వారికి స్వాతంత్ర్యం ఇవ్వటమేనని ఆయన అన్నారు.

బెర్లిన్‌ను గురించి కూడా ప్రధాని క్లుప్తంగా ప్రస్తావించారు. ఈ సమస్యను గురించి నేరుగా ఆయన ఏమీ అనకపోయినప్పటికీ "ఈ సమస్య కారణంగా ప్రపంచ యుద్ధం ప్రజ్వరిల్లే ప్రమాదం ఉన్నది గనక ఆ కారణంగా ఇది మాకు ఆందోళనను కల్గిస్తున్నద"ని అన్నారు.

ఆకస్మిక దాడుల నివారణ సమస్యపై జెనీవాలో జరుగనున్న సమావేశంలో చిన్న చిన్న ఒప్పందాలన్నా కుదురుతాయనిప్రధానిఆశాభావాన్ని ప్రకటించారు

అణ్వస్త్ర పరీక్షల విరమణ విషయంలో "ఆశజనకమైన" గుర్తులు కనిపిస్తున్నాయని శ్రీ నెహ్రూ అన్నారు.

రాష్ట్రపతి మలయా, ఇండోనీషియా పర్యటన గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు. జపాన్, మలయాలలో రాష్ట్రపతి పర్యటన చాలా విజయవంతమైనదని, ఇండోనీషియాలో కూడా అలాగే కాగలదని ఆశిస్తున్నట్టు ఆయన తెలిపారు.

పయోనీర్ 111 భూమి వాతావరణంలోనికి తిరిగి ప్రవేశించి సహారా అడవిపై ట్యునీషియా, అల్జీరియాల మధ్య విచ్ఛిన్నమై పోయినదట.

ఆర్డినెన్సులు

(1వ పేజీ తరువాయి)

లకు ఒకఆర్డినెన్సుకు సంబంధించిన ప్రతి, సభ్యులకు అందచేయబడినదని అన్నారు.

ఖాదీ, గ్రామోద్యోగ బోర్డు నిబంధనావళికి సంబంధించి, ఒక ఆర్డినెన్సును జారీచేయవలసినంత అవసరం ఏమి కలిగిందో తమకు అర్థంకావటంలేదని డిప్యూటీస్పీకర్ శ్రీ కొండా లక్ష్మణ్ అన్నారు.

ఆర్డినెన్సును జారీచేయటానికని అసెంబ్లీ సమావేశాలను ఆపుచేయటం పార్లమెంటరీవిధానానికి విరుద్ధమని జాతీయ పక్ష నాయకుడు శ్రీ ఆర్.వి. రామకృష్ణ రాజుగారు వెల్లడించారు.

సమావేశాలను ఆపుచేసేకంటె సమావేశం జరిపి, అందులో ఆ బిల్లును ఆమోదింప చేస్తే ఎంతో బాగుండేదని సోషలిస్టు పక్ష నాయకుడు శ్రీ పి. నరసింగరావుగారు విమర్శించారు.

ఆ తరువాత ప్లానింగ్‌మంత్రి శ్రీ వి. బి. రాజుగారు మాట్లాడారు. ఆయన, అసెంబ్లీ సమావేశాలను ఆపుచేయటంలో ప్రభుత్వానికి ఎటువంటి దురభిప్రాయం లేదని, అదీకాక, అది చేసినపని రాజ్యాంగ నిబంధనావళికి భిన్నం కానేకాదని అన్నారు.

అనంతరం, కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ మంతెన వెంకటరాజుగారు మాట్లాడుతూ, ప్రభుత్వం, ఇకముందైనా ఇటువంటివి జరుగకుండా చూడాలని కోరారు.

ఆతరువాత రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"ఆర్డినెన్సులద్వారా పరిపాలన సాగించాలన్న అభిప్రాయం ప్రభుత్వానికి యేమాత్రంగానులేదు. అది దానికి ఆనందదాయకమైన విషయం కూడాకాదు. చట్టబద్ధమైన ఖాదీగ్రామ పరిశ్రమలబోర్డు నెలకొల్పబడకపోతే, కేంద్రంగాని, అఖిలభారత ఖాదీగ్రామ పరిశ్రమల కమిషన్‌గాని రాష్ట్రానికి గ్రాంటులియ్యటానికి అంగీకరించలేదు. ఇవిధంగా మళ్ళీరాష్ట్రానికి 60 లక్షల రూపాయలు నష్టంవచ్చేది."

అనంతరం స్పీకర్, శ్రీ కాళేశ్వరరావుగారు ప్రసంగిస్తూ, అసెంబ్లీలోని వివిధపక్షాలకుచెందిన సభ్యులు తమతమ అసంతృప్తి వెల్లడించారని, ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించాలనిఅన్నారు.

అదనపు డిమాండ్లు

(1వ పేజీ తరువాయి)

ఈ కంపెనీలో నూరేళ్లో రూపాయలవి 26,700 సాధారణ వాటాలు ఉండేవి. ఈ వాటాలలో ప్రతి ఐదింటికి మూడేరి కొప్పున ఖరీదు చేసుకొనటానికి పూర్వపు హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వానికి వారసులయినవారికి హక్కు ఉంటుంది. ఈ వాటాలసంఖ్య 16,020. ఇందులోనుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంభాగానికి 9,227 వాటాలు వస్తాయి. తక్కినవి మైసూర్, బొంబాయి ప్రభుత్వాలకు పోతాయి.

ఈ వాటాలేకాక రాష్ట్ర ప్రభుత్వం అజంజాహి బట్టల మిల్లులో సుమారు లక్షా 80 వేలు ఖర్చుచేసి 3 వేల ఇక్విటీ వాటాలు కొనటానికికూడా నిర్ణయించినది. ప్రస్తుతం ఈ కంపెనీలో రాష్ట్ర ప్రభుత్వానికి 32 శాతం వాటాలున్నాయి. ఈ సంఖ్యను 51 శాతానికి పెంచించటానికిగాను మార్కెట్‌లో లభ్యమయ్యే వాటాలన్నీ కొనాలని ప్రభుత్వం సంకల్పం. 51 శాతం వరకు వాటాలు లభించనిపక్షంలో తమ వాటాల సంఖ్యను వీలైనంత పెంచుకోవాలని ప్రభుత్వం సంకల్పం.

ఈ పద్దుక్రింద కూడా 100 రూపాయల టోకన్ గ్రాంటు మంజూరు చేయాలని కోరబడింది.

ఆంధ్రప్రదేశ్ వార్తా పత్రికల ప్రదర్శనం

హైదరాబాద్, డిసెంబరు 8.

ఉస్మానియా విశ్వవిద్యాలయ జర్నలిజం విద్యార్థి శ్రీ నర్రావుల సుబ్బారావుగారు యిలా వ్రాస్తున్నారు:

ఆంధ్రప్రదేశ్ వార్తా పత్రికల ప్రదర్శనం జనవరి మొదటి వారంలో హైదరాబాదునందు ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ ఆధ్వర్యమున నిర్వహించుటకు నిర్ణయింపబడినది. వివిధ పత్రికల సంపాదకులు (దిన,మాస, వార, తదితర పత్రికలు) రెండేసిప్రతులు వెంటనే "జర్నలిజం డిపార్టుమెంటు ఆర్టు కళాశాల ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్" చిరునామాకు పంపి, మాధ్యమికి దోహదకారులుగా వ్యవహరించగలరని విశ్వసిస్తున్నాను.

1898-1958

పండిట్ డి. గోపాలాచార్యులు — డాక్టర్ డి. వేంకటాచార్యులు

ఆయుర్వేదాశ్రమం

వజ్రానందోత్సవము

అర్పణ

మా వజ్రోత్సవ శుభ సమయమున మా సంస్థ పలువర్గములు వ్యాధిపీడితులను సుఖవాతావరణము నిలుపుట కరువుకలవారు చేసిన మా ఈ సంస్థ వ్యవస్థాపకులు కీ॥శే॥ పండిట్ డి. గోపాలాచార్యులవారు, డాక్టర్ డి. వేంకటాచార్యులవారు అందించిన ఉదారాశయములతో, భగవాన్ శ్రీ ధన్వంతరివారి ఆశీస్సులతో 1958 సంవత్సరము నందు నమస్కరించుచు హామీ యిచ్చుచున్నాము.

ఈ ముఖ్య సమయమున వజ్రోత్సవమునకు అధ్యక్షత వహించు [illegible], ఆయుర్వేదముపై గల అపార ప్రేమాతిశయమును ప్రకటించిన శ్రీ శ్రీ [illegible] మహారాజా వారికిన్ని, భారతదేశమంతటను, విదేశములందును గల పౌరులు, వైద్యులు, ఔషధ విక్రేతలు, ఏజంటులు, అశేష వర్తక ప్రముఖులు, పంపిణీదారులకును మరియు కృతజ్ఞతాభివందనము లర్పించుచు, ఇప్పటివలెనే ఇకముందునుండా మీరందరు మమ్ము సహకరింతురని పాలకవర్గమువారు ఆశించుచున్నారు.

ఆయుర్వేదాశ్రమం, మద్రాసు-17.

ప్రఖ్యాతిగాంచిన క్రింది ఔషధములను తయారుచేయువారు

జీవామృతం — అరుణ — బాలప్రాస

Easterns

Printed and Published by Srimati Sita Yudhvir at "Vir Milap Press" Mukarramjahi Road, Hyderabad, Editor: K. S. Subrahmanyam.